ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

బుధవారం 22-04-2026 పేజీలు : 16

నిజాంపేట్ కార్పొరేషన్లో ఎస్ ఎం డి పి పనుల్లో
## భారీ గోల్‌మాల్?
పని పూర్తికాకుండానే బిల్లుల చెల్లింపు..
క్షేత్రస్థాయిలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు!



9 పేజీలో...

# రైతు వేదికలకు తాళం

▶అన్నదాతల అవస్థలు వర్ణనాతీతం
▶ పీఎం కిసాన్ సర్వే సాకుతో
▶కార్యాలయాలకు గైర్హాజరెనా!
▶ఎండలో పడికాపులు కాస్తున్న రైతులు

చర్ల, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): చర్ల మండలంలో వ్యవసాయ అధికారి కార్యాలయం పనితీరుపై రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో, పనుల నిమిత్తం వచ్చే రైతులు నిత్యం రైతు వేదికల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోతున్నారు. మంగళవారం కొందరు రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి రాగా, అక్కడ అధికారులు కానీ, సిబ్బంది కానీ అందుబాటులో లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

**బోర్డులు లేవు.. సమాచారం అంతకన్నా లేదు!**

కార్యాలయం ఎప్పుడు తెరుస్తారో, ఎప్పుడు మూసివేస్తారో తెలియని పరిస్థితి నెలకొందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం కార్యాలయం వెలుపల అధికారుల ఫోన్ నెంబర్లు గానీ, కార్యాలయ పనివేళలు గానీ, రోజువారీ కార్యక్రమాల వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. మేము ఎండలో దూర ప్రాంతాల నుండి వస్తుంటే, ఇక్కడ కనీసం ఎవరిని అడగాలో కూడా తెలియడం లేదు అని కొయ్యూరు గ్రామానికి చెందిన ఇరుప రామకృష్ణ మరియు ఇర్పా మంగమ్మ తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

**పీఎం కిసాన్ సర్వే సాకుతోనేనా?**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకంలో పారదర్శకత కోసం ప్రభుత్వం క్షేత్రస్థాయి వెరిఫికేషన్ చేపడుతోంది. ఈ క్రమంలో రైతులకు ఉన్న భూమి, సాగు వివరాలు, ఆధార్ అనుసంధానం, ఈ-కేవైసీ వంటి అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. అయితే, ఈ పనుల పేరు చెప్పి ఏకంగా కార్యాలయానికే తాళం వేయడం ఎంతవరకు సమంజసమని మండల రైతులు ప్రశ్నిస్తున్నారు.

క్షేత్రస్థాయి పనులకు వెళ్లేటప్పుడు కార్యాలయంలో కనీసం ఒక సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. అధికారుల పర్యటన వివరాలను ముందుగానే రైతులకు తెలియజేయాలి. కార్యాలయం ముందు సమాచార బోర్డులు, హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేయాలి.

వ్యవసాయ సీజన్ దగ్గర పడుతున్న తరుణంలో, అధికారులు ఇలా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్ల సామాన్య రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్ల మండల వ్యవసాయ కార్యాలయం సక్రమంగా పనిచేసేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

**ఇర్పా రామకృష్ణ, కొయ్యూరు రైతు :** నిత్యం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాం ఇక్కడ ఎవరు అధికారులు కనిపించడం నేను మా అమ్మ ఎండలో పడిగాపులు కాస్తున్న అధికారులు కార్యాలయంలో గత వారం రోజులుగా కనిపించడం లేదు



గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ బలరామిరెడ్డి
## మృతి




10 పేజీలో...

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

11 పేజీలో...



## నిజాంపేటలో 'హైడ్రా' మార్క్..
- కబ్జాకోరల నుంచి సర్కారు భూమి విముక్తి!
- సర్వే నంబర్ 334లో బీసీ హాస్టల్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.. రెవెన్యూ, హైడ్రా అధికారులపై ప్రశంసల జల్లు

13 పేజీలో...

## జనగణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి
→ ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదు
→ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

12 పేజీలో...

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా
## సదుపాయాలు కల్పించాలి
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



13 పేజీలో...

## కొత్త బొగ్గు అమ్మకం విధానం లోనూ ప్రభుత్వ సంస్థలు సత్తా చాటాలి
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి.
--వీడియో కాన్ఫరెన్స్ హాజరైన సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి

సింగరేణి భవన్,ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర) భారతదేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్న నేపథ్యంలో ప్రతీ ప్రభుత్వ సంస్థ కూడా బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పోటీ మార్కెట్లో నిలదొక్కుకునేలా కృషి చేయాలని,సింగరేణి సంస్థ కూడా ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని,నాణ్యతా ప్రమాణాలు పెంచుకొని ముందుకు సాగాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం కొత్త ఢిల్లీ నుంచి ఆయన దేశవ్యాప్త బొగ్గు కంపెనీల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బొగ్గు వినియోగదారులు తమకు నచ్చిన చోట నచ్చిన గ్రేడు బొగ్గును పొందే విధంగా నేషనల్ కోల్ ఎక్స్చేంజ్ ద్వారా బొగ్గు అమ్మకపు విధానాన్ని

12 పేజీలో...



# ఎండల తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-రాంరెడ్డిపల్లిలో ఆర్ఎస్ ప్యాకెట్లు అందిస్తున్న సర్పంచి**

కుల్కచర్ల, ఎప్రిల్ 21(విజన్ ఆంధ్ర): ఎండల తీవ్రత పట్ల ఉపాధి హామీ కూలీలు అప్రమత్తంగా ఉండాలని రాంరెడ్డిపల్లి సర్పంచి నర్సిములు యాదవ్ తెలిపారు. కుల్కచర్ల మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచి ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయించారు. ఎండల తీవ్రత వల్ల ఎక్కువగా వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. అందుకే మంచి నీటిని ఎక్కువగా తాగాలని డీ హైడ్రేషన్ కు గురైన వ్యక్తికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి లక్ష్మయ్యగౌడ్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు రాగిజావ అందజేత

**2 నెలలు రాగిజావ అందజేస్తానన్న సర్పంచ్ దాము**

విజన్ ఆంధ్ర అక్కన్నపేట ఏప్రిల్ 21 అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో పనిచేసే ఉపాధి హామీ కూలీలకు రాగి జావా అందించే కార్యక్రమాన్ని మంగళవారం సర్పంచ్ పాండ్రాల దాము ఆధ్వర్యంలో ప్రారంభించారు. మొదటి రోజు రాగిజావ ఖర్చులను మజ్జిగ ప్రదీప్ భరించారు. ఇకనుంచి ఉపాధి హామీ పనులు ఎన్ని రోజులు జరిగినా కానీ ప్రతిరోజు ఉదయం రాగి జావా అందింస్తానని సర్పంచ్ పాండ్రాల దాము తెలియజేశారు. దానికి అయ్యే ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఎండలు మండిపోతున్నాయి కాబట్టి పనికి వచ్చేవారు తొందరగా అలసిపోతున్నారని అన్నారు. వారు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా రాగిజావ తాగాలని సూచించారు. అంతేకాకుండా ప్రతిరోజు ఉదయాన్నే చల్లని నీళ్లను కూడా తాన స్వంత ఖర్చులతో అందజేస్తున్నానని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఫోటో క్యాప్చర్ విధానం వల్ల ఉపాధి హామీ కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ యాప్ ను తొలగించి మునుపటిలాగే పనులు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాచర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు మంద శ్రీనివాస్, గిరవేణి అనూష, బైరి శీను, రామస్వామి, పాములపర్తి రాజు, దండగుల సురేష్, వేముల లత, మాచర్ల బాలవ్వ, జానకి సంపత్, టెక్నికల్ అసిస్టెంట్ ఉమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి, గ్రామ కార్యదర్శి నిర్మల, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు, పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ పాఠశాలల్లో విద్యార్థుల 'ప్రతిభ ఉత్సవం'

**- ఘనంగా సంక్షేమ వారోత్సవాలు**

**- విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు**



గాదిగూడ, ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలంలోని గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం''సంక్షేమ వారోత్సవాలు'' అత్యంత వైభవంగా జరిగాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన''ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'' ప్రత్యేక కార్యాచరణలో భాగంగా వేడుకలను నిర్వహించారు.ప్రతిభ ఉత్సవం
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, వారి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఝరి కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల్లో 'ప్రతిభ ఉత్సవం'నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఈ క్రింది పోటీలు నిర్వహించి వారి ఉత్సాహాన్ని నింపారు.గౌరీ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్.సి.ఆర్.పి (రాజన్న) ఈట పాల్గొని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్ సీ ఆర్ పీ మాట్లాడుతూ,ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందని,వారిలో దాగి ఉన్న ప్రతిభ బయటకు వస్తుందని కొనియాడారు.అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సిఆర్పి కే ఈట,పాఠశాల ఉపాధ్యాయులు చవాన్ దీపక్, విద్యార్థుల తల్లిదండ్రులు,పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గం యువతకు సువర్ణ అవకాశము.

**ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

తొర్రూర్ ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) : పాలకుర్తి నియోజకవర్గంలో యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి మరో ముఖ్యమైన అడుగు ముందుకు వేశారు. తన సొంత నిధులతో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి యువతలో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని
ఈ కార్యక్రమం తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, శిక్షణ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత, విద్యార్థిని విద్యార్థులు హాజరై ఆసక్తి చూపడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుండటంతో, యువతకు కంప్యూటర్ జ్ఞానం అత్యవసరమైందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత కూడా నగరాల యువతతో సమానంగా అవకాశాలు పొందాలంటే డిజిటల్ నైపుణ్యాలు తప్పనిసరి అని వారు అన్నారు. అందుకే ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం,



, ఇంటర్నెట్ వినియోగం, డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ అప్లికేషన్లు, ఈ–గవర్నెన్స్ సేవలు వంటి అంశాలలో ప్రాక్టికల్ శిక్షణ అందించనున్నారు. అనుభవజ్ఞులైన ఇన్‌స్ట్రక్టర్లు విద్యార్థులకు పాఠాలు బోధించనుండగా, శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని నిర్వాహకులు తెలిపారు.కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేయబడతాయని, ఈ సర్టిఫికెట్లు ఉద్యోగఅవకాశాలసాధనలోఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూనం .శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజనీ రాజశేఖర్, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, పాల్వంచ కోటేశ్వర్ బసవ బోయిన ప్రవీణ్ యాదవ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్దల పరుశురాం స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మందమర్రిలో 'మసి'బారుతున్న సెక్యూరిటీ గార్డ్ల బతుకులు..

**- కార్మిక శాఖ మంత్రి ఇలాకాలోనే అన్యాయం?**

మందమర్రి,రామకృష్ణాపూర్ ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర) : నిన్నటి వరకు గనులకు కాపలాగా ఉన్న సెక్యూరిటీ గార్డులు, నేడు తమ బతుకులే తెరుచుకోని పుస్తకాల్లా మారడంతో రోడ్డున పడ్డారు. తమ ఇలాకాలోనే కార్మికులు ఆకలితో అలమటిస్తుంటే, అటు సింగరేణి యాజమాన్యం, ఇటు పాలకులు మొద్దునిద్ర పోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
??మందమర్రి ఏరియాలో గత కొన్ని ఏళ్లుగా సింగరేణి ఆస్తులకు కాపలాగా ఉన్న సుమారు 200పైగా మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది. పాత కాంట్రాక్ట్ గడువు ముగిసినా, కొత్త టెండర్ల ప్రక్రియలో జరుగుతున్న జాప్యం వారి పాలిట మరణశాసనంగా మారింది. నెలలు గడుస్తున్నా విధుల్లోకి పిలవకపోవడంతో, రెక్కాడితే గానీ డొక్కాడని ఈ పేద కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఇటీవలే వీరంతా రోడ్లపైకి వచ్చి, మార్కెట్లలో భిక్షాటన చేస్తూ తమ నిరసనను వినూత్నంగా, ఆవేదనతో



వ్యక్తం చేయడం స్థానికంగా కలకలం రేపింది.

**?బి మంత్రి 'కోట'లో కార్మికుల కోత!**

?చెన్నూరు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ, అటు కార్మిక శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న నేత ఇలాకాలోనే ఈ అన్యాయం జరగడం గమనార్హం.సొంత గడ్డపై ఉన్న కార్మికుల కడుపు నింపలేని మంత్రి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికులకు ఏం న్యాయం చేస్తారు? మేధావులు, కార్మిక సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.
?రాజకీయ పలుకుబడి ఉన్న చోటే సామాన్యుడి గొంతు నొక్కేస్తుంటే, ఇక సామాన్య ప్రజల సమస్యలు వినేవారెవరనే చర్చ ఊపందుకుంది. కార్మిక శాఖ మంత్రిగా ఉన్న తన సొంత నియోజకవర్గంలోని సింగరేణి గార్డుల రోదన వినిపించడం లేదా? నియోజకవర్గ ప్రజలు ఘాటుగా విమర్శిస్తున్నారు.
?సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి కొత్త టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని, గతంలో పనిచేసిన గార్డులందరికీ ప్రాధాన్యతనిచ్చి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్లు పెల్లుబుకుతున్నాయి. లేని పక్షంలో ఈ సెక్యూరిటీ గార్డుల ఆగ్రహం సెగలు కక్కడం ఖాయమని, అది పాలకుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# బాలంపేట కేజీబీవీ స్కూల్ లో విద్యార్థినిలకు అవగాహన

### -వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా మరియు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశానుసారం

దౌల్తాబాద్ విజన్ ఆంధ్ర ( ఏప్రిల్ 21): వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పోలీస్ స్టేషన్ పరిధి లోని బాలంపేట కేజీబీవీ స్కూల్ లో పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు మహిళలపై జరుగుతున్న నేరాలపై స్కూల్ విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. మహిళ పై జరుగుతున్న నేరాలు. నిర్భయ చట్టం, ఫోక్సో యాక్ట్ గురించి. 100డయాల్, "షీ" టీమ్ నం -181. సీసీ కేమెరాలు. బాల్య వివాహాలు. బాల కార్మిక వ్యవస్థ. కమ్యూనిటీ పోలిసింగ్. మానవ అక్రమ రవాణా. మద్యపాన నిషేధం. బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు. గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం. సైబర్ క్రైమ్స్ నం:1930 పై. వివిధ అంశాలపై విద్యార్థిని లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్కూల్ ఎస్.ఓ జ్యోతి ,ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినిలు,మరియు "షీ" టీమ్ సభ్యులు బి.సావిత్రి పాల్గొన్నారు.

## పంచాయతీ భవన నిర్మాణాని కి భూమి పూజ చేసిన పోచారం.



బాన్సువాడ ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర). నూతన పంచాయతీ భవన నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ నియోజకవర్గం లోని వర్ని మండలం వకీల్ ఫారం గ్రామం లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షల రూపాయల తో నూతనం గా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమం లో వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, వకీల్ ఫారం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సూరంపల్లిలో రైతులకు అవగాహన సదస్సు

దౌల్తాబాద్,ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో శ్రీ గణేష్ ఆగ్రో కెమికల్స్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సోకలి సాయిలు నాలుగు ఎకరాల్లో సాగుచేసిన పంటను పరిశీలించారు. శ్రీరామ సీడ్స్‌కు చెందిన 'రమ్య' రకం విత్తనాన్ని వినియోగించడం ద్వారా అధిక దిగుబడి సాధ్యమవుతుందని నిర్వాహకులు తెలిపారు.ఎకరాకు సుమారు 10 కిలోల విత్తనం వాడితే 35 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశముందని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఆగ్రో కెమికల్స్ యజమాని గంప సతీష్ కుమార్ పాల్గొన్నారు. శ్రీరామ సీడ్స్ సిబ్బంది అరిఫ్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు. తక్కువ ధరకు లభించే నాసిరకం విత్తనాలను కొనుగోలు చేయడం వల్ల నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాబోయే వర్షాకాల సీజన్‌లో 'రమ్య' రకాన్ని విస్తృతంగా సాగు చేసి రైతులు లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగరాజ్, కృష్ణ, మహేష్, మల్లేశం, మైసయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్‌లో సామాజిక న్యాయం అవసరం

### - దళిత క్రైస్తవుల హక్కులపై పునర్ సమీక్ష కోరిన
### - దళిత హక్కుల పోరాట సమితి




బెల్లంపల్లి, ఏప్రిల్ 21 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) సమావేశం జరిగింది. రాష్ట్ర సమితికి ఎన్నికైన జిల్లా నాయకత్వానికి ఈ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ, మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు తీసుకొచ్చిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు నిజమైన సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించేలా ఉండాలని అన్నారు.
ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు ప్రత్యేకంగా వాటా కేటాయిస్తూ సముచిత న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ బిల్లు తన అసలు లక్ష్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
అలాగే దేశంలో దళిత క్రైస్తవులపై జరుగుతున్న అన్యాయం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మతం మారిన కారణంగా దళితుల హక్కులను నిరాకరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. దళిత క్రైస్తవుల రిజర్వేషన్‌కు సంబంధించిన న్యాయ, విధాన పరమైన అడ్డంకులను తొలగించి, సంబంధిత తీర్పులను పునర్ సమీక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.
ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఇక ఏప్రిల్ 16, 17 తేదీలలో వరంగల్‌లో జరిగిన రెండో రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన దేవి పోచన్నతో పాటు రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నికైన మామిడి గోపి, బొల్లం తిలక్ అంబేద్కర్‌లను సిపిఐ ప్రజాసంఘాల నాయకులు సన్మానించారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, నాయకులు గుండా మాణిక్యం, రత్నం రాజన్న, బొంకూరి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ ఫ్లెక్సీలకు ఎలుకల పాలు

### ... అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు



దౌల్తాబాద్,ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకానికి సంబంధించిన లబ్ధిదారుల వివరాలతో గ్రామాల్లో ఏర్పాటు చేయాల్సిన ఫ్లెక్సీలు అధికారుల నిర్లక్ష్యంతో వృథా అవుతున్నాయి. లక్షల రూపాయలు ఖర్చు చేసి ముద్రించిన ఈ ఫ్లెక్సీలు గ్రామాల్లో ఏర్పాటు చేయాల్సి ఉండగా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలోనే పేరుకుపోయి ఎలుకల పాలు కావడం ఆగ్రహానికి గురిచేస్తోంది. మండల వ్యవసాయాధికారి సాయికిరణ్ నిర్లక్ష్య వైఖరి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం రైతులకు పారదర్శకంగా సమాచారం అందించేందుకు తీసుకున్న చర్యలు అమలు దశలో విఫలమవుతున్నాయని వారు అంటున్నారు. గ్రామాల్లో ప్రదర్శించాల్సిన ఫ్లెక్సీలు రైతులకు ఉపయోగపడకుండా నిల్వల్లోనే పాడైపోవడం ప్రభుత్వ ధనాన్ని వృథా చేసినట్లేనని విమర్శిస్తున్నారు. రైతు రుణమాఫీ లబ్ధిదారుల వివరాలు అందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరుగారుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఫ్లెక్సీలను గ్రామాల్లో ఏర్పాటు చేయడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# విశ్వబ్రాహ్మణులను ముక్కలు చేసి చూపడం ప్రభుత్వ కుట్ర

### -సర్వే గణాంకాలను తక్షణమే సవరించాలి

### -విశ్వకర్మ రాష్ట్ర నాయకులు తుమ్మోజు రామమూర్తి డిమాండ్.



కారేపల్లి,ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సామాజిక ఆర్థిక సర్వేలో విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ సామాజిక వర్గాన్ని అవమానపరిచే రీతిలో గణాంకాలను విడుదల చేయడాన్ని విశ్వకర్మ రాష్ట్ర నాయకులు తుమ్మోజు రామమూర్తి తీవ్రంగా ఖండించారు. బుధవారం మండల కేంద్రమైన కారేపల్లి లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మండల విశ్వకర్మ / విశ్వబ్రాహ్మణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు వేములూరి కోటాచారితో కలిసి ఆయన మాట్లాడుతూ విశ్వకర్మలపై అనుసరిస్తున్న ప్రభుత్వ విధానాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బి.సి-బి గ్రూపులో సీరియల్ నంబర్ 21లో ఉన్న 'విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ' అనే చట్టబద్ధమైన కుల నామాన్ని పక్కన పెట్టి,కేవలం వృత్తుల వారీగా జనాభాను ముక్కలు చేసి చూపడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇది విశ్వకర్మల అస్తిత్వాన్ని దెబ్బతీసి, కులాన్ని బలహీనపరిచే కుట్ర అని ఆయన ఆరోపించారు. ఇతర కులాల పేర్లను మాతృభాషలో గౌరవప్రదంగా పేర్కొంటూ,విశ్వబ్రాహ్మణులను మాత్రం గోల్డ్ స్మిత్,బ్లాక్ స్మిత్,బ్రాంజ్ స్మిత్ అంటూ ఆంగ్ల పదాలతో విడగొట్టి చూపడం భాషా వివక్షే కాకుండా,సామాజిక వర్గ గౌరవాన్ని కించపరచడమేనని మండిపడ్డారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన అంకెల్లో పారదర్శకత లేదని,ఒకవేళ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే గ్రామాల వారీగా సర్వే చేసిన లబ్ధిదారుల పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సర్వే రికార్డులలో వృత్తి పేరును తొలగించి, 'విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ' అనే కుల నామాన్ని పునరుద్ధరించాలని,విడివిడిగా చూపిన ఐదు వృత్తుల గణాంకాలను ఏకం చేసి పూర్తి జనాభా వివరాలను అధికారికంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో నిర్వహించే ఏ గణన అయినా కుల నామాలతోనే జరగాలని స్పష్టం చేశారు. ఈ పోరాటం కేవలం అంకెల కోసం మాత్రమే కాదు, విశ్వకర్మల ఆత్మగౌరవం కోసమని, ప్రభుత్వం త్వరగా స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటికే నిర్వహించిన సర్వేను ఉపసంహరించుకొని నూతనంగా విశ్వకర్మ పేరుతో సర్వే చేసి తమ జాతీయులను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ నాయకులు అద్దంకి వీరభద్రచారి, పోలోజు ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ, అటవీ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సబ్ కలెక్టర్



కల్లూరు,ఏప్రిల్21(విజన్ ఆంధ్ర )పట్టణం లో గల సబ్ కలెక్టర్ కార్యాలయం నందు మంగళవారం రెవిన్యూ శాఖ అధికారుల తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన కల్లూరు డివిజనల్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్. అటవీశాఖ,రెవెన్యూ శాఖల అధికారులతో కొనసాగుతున్న భూవివాదాలు, సరిహద్దుల నిర్ధారణ (బౌండరీ ఫిక్సేషన్), భూ రికార్డుల సమన్వయం, ఆక్రమణల నివారణ, సంబంధిత పరిపాలనా సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరగతిన పరిష్కరించుటకు, భూసరిహద్దుల స్పష్టమైన గుర్తింపు చేపట్టుటకు, మరియు శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయుటకు అవసరమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ, అటవీ శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు



కల్లూరు, ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర): ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పుట్టినరోజు పురస్కరించుకొని మంగళవారం పట్టణ మెయిన్ రోడ్డు సెంటర్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సిరాజుద్దీన్, కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు ఇజ్జ గాని శ్రీలత ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ నందు పెషేంట్ లకు ఫ్రూట్స్, మజ్జిగ ప్యాకెట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, కిసాన్ ఉపాధ్యక్షులు యలమరెడ్డి వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగినది.

## హెచ్ పీవీ వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితం

### - కుల్కచర్ల కెజీబీవీ పాఠశాలలో వ్యాక్సిన్ వేస్తున్న ఏఎన్ఎం

కుల్కచర్ల, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): హెచ్ పీవీ వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితం అని కుల్కచర్ల మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు. కుల్కచర్ల కెజీబీవీ పాఠశాలలో బాలికలకు హెచ్ పీవీ వ్యాక్సిన్ వేయించారు. వైద్యాధికారి మాట్లాడుతూ...గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ను నివారించడానికి హెచ్ పీవీ వ్యాక్సిన్ ఉపయోగపడుతుం దన్నారు. అందుకే 14-15 సంవత్సరాల వయస్సు కలిగిన బాలికలకు తప్పకుండా ఈ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ఈ వ్యాక్సిన్ పట్ల ఎలాంటి అపోహలు చెందరాదని తెలియజేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకట్, ఏఎన్ఎం సుజాత, తదితరులు పాల్గొన్నారు.



# ఎండల్లో మండిపోతున్న నిమ్మ ధరలు యాపిల్ కాయ తో పోటి పడుతున్న నిమ్మకాయ

కల్లూరు,ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర ): రాష్ట్రాల్లో భానుడు సెగలు గక్కుతున్నాడు. ఎండ తీవ్రతకు జనం బయటకు రావాలంటేనే భయపడుతున్నారు.

తెలంగాణ పలు ప్రాంతాల్లో 40 నుంచి 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం, వేడి ఉక్కపోతతో జనం విలవిలలాడుతున్నారు. ఈ క్రమంలో ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు చల్లని పానీయాల వైపు పరుగులు పెడుతున్నారు.

అటు ఎండల తీవ్రత పెరగడం, ఇటు శుభకార్యాల సీజన్ కావడంతో నిమ్మకాయలకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఫలితంగా మార్కెట్లో నిమ్మ ధరలకు రెక్కలొచ్చాయి..నిన్న మొన్నటి వరకు కిలో రూపాయలు కూడా పలకని నిమ్మకాయ.. నేడు మార్కెట్ ధర 50 కేజీల బస్తా ఏకంగా 10వేల రూపాయల మార్కును తాకింది.. చిన్నపాటి నిమ్మకాయను కూడా ఒక్కొక్కటి 10 రూపాయలకు విక్రయిస్తుండటం గమనార్హం. గతంలో కిలో రూ 30 లెక్కన కొనే సామాన్యుడు. ఇప్పుడు లెక్కపెట్టి కాయలను కొనే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు డిమాండ్ పెరిగినా సామాన్యుడికి మాత్రం అది భారంగా మారింది. ఇక శుభకార్యాల సీజన్ కావడంతో నిమ్మకాయల వినియోగం అనివార్యమైంది.



అయితే.. పెరిగిన ధరల వల్ల ఫంక్షన్లు చేసేవారు కూడా నిమ్మకాయల వాడకాన్ని తగ్గించుకుంటున్నారు. హోటళ్లు, జ్యూస్ సెంటర్ల యజమానులు సైతం ధరల పెరుగుదలతో కష్టమర్ల నుంచి అధిక ధరలు వసూలు చేయక తప్పడం లేదని వాపోతున్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో రేస్ ప్రభంజనం

### - జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన రేస్ విద్యార్థులు.

కోదాడ, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): జేఈఈ మెయిన్స్ సెషన్- 2 ఫలితాలను సోమవారం ఎన్ టి ఏ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన మొక్క చరణ్ సాయి 99.56 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో 1583, చిలుకూరు భాను శంకర్ 98.76 పర్సంటైల్ 5225, ఐ. కృష్ణ చరణ్ 97.25 పర్సంటైల్ సాధించి 6274 ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరి విభాగాలలో గుండ్లపల్లి రమ్యశ్రీ (ఈడబ్ల్యూఎస్) 431, చింతకాయల కార్తీక్1489 (ఓ బి సి), బానోతు గణేష్6148 , ఎం .సంజీవ్ 9132లు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన 100 మంది విద్యార్థులు .అడ్వాన్స్ కు అర్హత సాధించారు. జేఈఈ మెయిన్స్



ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ఎన్ఐటీల, ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షల్లో తమ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. కాలేజీలో సరైన శిక్షణ, విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి అధ్యాపకుల మార్గదర్శకత్వం వలన ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారులు తనిఖీలు

చౌటకూర్ ఏప్రిల్ 21( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలంలోని బొమ్మ రెడ్డి గూడెం గిరిజన తాండ లో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. తండాలోని కిరాణం దుకాణంలో మద్యం, నాటు సారా విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్సై విజయ్ కుమార్ సిబ్బందితో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. తండాలోని బెల్టు దుకాణాలు నిర్వహించకూడదంటూ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించడంతో గత కొంతకాలంగా బెల్టు దుకాణాలు నిర్వహణకు బ్రేక్ పడింది. తాజాగా కిరాణం దుకాణంలో అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపట్టడమే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి నాటు సారము తీసుకొని వచ్చి తండాలోని అమ్ముతున్నారంటూ ఎక్సైజ్ శాఖ అధికారులు సమాచారం అందింది. ఈ మేరకు తనిఖీలు చేపట్టిన ఎక్సైజ్ ఎస్ ఐ వివరించారు.

# కాసిపేటలో విత్తన షాపులలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు

బెల్లంపల్లి ఏప్రిల్ 21 విజన్ ఆంధ్ర : నకిలీ విత్తనాల విక్రయాన్ని అరికట్టేందుకు కాసిపేట మండలంలో మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించింది. ఈ బృందంలో మండల వ్యవసాయ అధికారి, తహశీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ సభ్యులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసిపేట, ముత్యంపల్లి గ్రామాల్లోని విత్తన దుకాణాలు మరియు గోదాములను తనిఖీ చేసి, విత్తన నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిసులు మరియు ఇతర రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. నకిలీ పత్తి విత్తనాలు లేదా గ్లైఫోసేట్‌కు ప్రతిరోధక విత్తనాలు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అవసరమైతే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

అదేవిధంగా విత్తనాలను కేవలం ఎంఆర్పీ ధరకు మాత్రమే విక్రయించాలని, రైతులకు తప్పనిసరిగా రశీదులు జారీ చేయాలని,



ఇన్వాయిసులు మరియు ఇతర రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డీలర్లకు సూచించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ప్రభాకర్, తహశీల్దార్ డి. సునీల్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సి కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపికకు కీలక ఇంటర్వ్యూలు

బెల్లంపల్లి, ఏప్రిల్ 21 విజన్ ఆంధ్ర : ఎస్సి కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ 2025-26 అమలులో భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం బెల్లంపల్లి మండలంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఆర్. మహేందర్ తెలిపారు.

ఈ ఇంటర్వ్యూలు ఏప్రిల్ 23న ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరగనున్నాయి. అర్హులైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కమిటీకి ఎంపీడీఓ చైర్మన్/కన్వీనర్‌గా వ్యవహరించగా, మండల ప్రత్యేకాధికారి, ఎస్‌బీఐ, యూబీఐ, టీజీబీ బ్యాంక్ మేనేజర్లు, వ్యవసాయ మరియు పశువైద్య అధికారులు, ఐకేపీ, ఎస్సి కార్పొరేషన్ ప్రతినిధులు సభ్యులుగా పాల్గొననున్నారు.

అన్ని విభాగాల సమన్వయంతో అర్హులైన లబ్ధిదారులను నిష్పాక్షికంగా ఎంపిక చేస్తామని, సంబంధిత అధికారులు నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీఓ ఆర్. మహేందర్ సూచించారు.

## అవార్డు గ్రహీతలకు సన్మానం

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్

బెల్లంపల్లి ఏప్రిల్ 21 విజన్ ఆంధ్ర : దళిత రత్న అవార్డు గ్రహీతలను ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ మంగళవారం బెల్లంపల్లి పట్టణం లో శాలువాలతో సన్మానించారు.

అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ సమాజంలో చైతన్యం తీసుకొస్తున్న నాయకులను అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న అన్యాయాలు, దాడులు, సామాజిక బహిష్కరణలను ఖండిస్తూ, వారి ఆత్మగౌరవం కోసం కృషి చేసే వారిని ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమన్నారు. మాదిగ హక్కుల దండోరా నాయకులు గంగారపు రమేష్, అకునూరి రాజ్‌కుమార్, ఎనగందుల శివాజీ, గోగర్ల శేఖర్‌లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



అవార్డు గ్రహీతలు మరింత బాధ్యతతో అణగారిన వర్గాల కోసం పని చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాట్లాడుతూ--- అవార్డు గ్రహీతలు మరింత బాధ్యతతో దళితుల హక్కుల కోసం కృషి కొనసాగించాలని అన్నారు.

## చెత్త వేస్తే రూ.5,000 ఫైన్...

### - బెల్లంపల్లిలో మున్సిపల్ కఠిన చర్యలు

బెల్లంపల్లి ఏప్రిల్ 21 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలో పరిశు భ్రత నిబంధనల అమలులో మునిసిపల్ అధికారులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో, సంగీత మొబైల్ షాప్ ముందు చెత్త వేసినట్లు గుర్తించిన ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ వెంటనే చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ముస్తఫ్ అనే వ్యక్తిపై రూ.5,000 జరిమానా విధించారు. పట్టణంలో పరిశుభ్రతను కాపాడేందుకు మునిసిపాలిటీ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా వాణిజ్య దుకాణాల యజమానులు తమ షాపుల ముందు చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెత్తను నిర్దిష్ట స్థలాల్లోనే వేయాలని, ప్రజా ప్రదేశాలను కాలుష్యానికి గురిచేయకుండా సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సంపత్ కోరారు.

అదేవిధంగా, నిబంధనలు ఉల్లంఘించే వారిపై మునిసిపల్ చట్టాల ప్రకారం భారీ జరిమానాలు, ఇతర కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, శుభ్రమైన వాతావరణంతో ఉంచేందుకు ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని మునిసిపల్ అధికారులు కోరారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

### - మార్కెట్ కమిటీ చైర్మన్ కనకయ్య

దౌల్తాబాద్,ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర): రైతులు పండించిన వడ్లను సమయానికి కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలంటే వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోళ్లు ప్రారంభించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో దౌల్తాబాద్, రాయపోల్ మండలాలకు సంబంధించిన ఐకేపీ ఎపీఎంలు, సీసీలు, సీఏలు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని నిల్వ చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆలస్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తే రైతులకు ఉపశమనం కలుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, తేమ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు తడవకుండా కవర్లు, తూకం యంత్రాలు, తాగునీటి సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. సమావేశంలో అధికారులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని త్వరలోనే కొనుగోళ్లు ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని, తేమ శాతం నిర్దేశిత ప్రమాణాల్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మద్దెల స్వామి, మార్కెట్ కమిటీ కార్యదర్శి సుగ్రీవ్, ఏపీఎంలు మహిపాల్,యాదగిరి, వ్యవసాయాధికారులు సాయి కిరణ్,నరేష్ తోపాటు సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

-కొంత మంది అధికారుల నిర్లక్ష్య ధోరణి

సమావేశం జరుగుతున్న సమయంలో కొంత మంది అధికారులు సెల్‌ఫోన్లలో నిమగ్నమవగా, మరికొంత మంది నిద్రలోకి జారుకన్నారు. రైతుల సమస్యలపై చర్చించే కీలక సమావేశాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులు ఇలాంటి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించారు.

## మిషన్ భగీరథ పథకంలో అవినీతి పై విచారణ చేపట్టాలి

**- - గ్రామాల్లో వృధాగా పడి ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు**

**-నల్లాలు, కలెక్షన్లు ఇవ్వకుండానే బిల్లులు డ్రా చేసుకున్నారు**

**--అసంపూర్తిగా ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలి**

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు డిమాండ్**

మునగాల ఎప్రిల్21 (విజన్ ఆంధ్ర) : మునగాల మండలంలో మిషన్ భగీరథ పథకంలో జరిగిన అవినీతి పనులపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఎం మండలం కార్యదర్శి బుర్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం పనుల్లో అనేక లోపాలు, అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆయన ఆరోపించారు. గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి వృధాగా వదిలేశారని, పైపులు వేయకుండానే వేసినట్లు బిల్లు డ్రా చేసుకున్నారని ఆరోపించారు. నాణ్యత ప్రమాణాలను పాటించకుండా పనులు నిర్వహించారని, ప్రజలకు సరైన తాగునీటి సౌకర్యం అందడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి, జరిగిన పనులపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమాలు నిరూపితమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, లోపాలను సరిదిద్ది ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, కలకోవ సర్పంచ్ వెంకటాద్రి, సిపిఎం మండల కమిటీ సభ్యులు స్టాలిన్ రెడ్డి పాల్గొన్నారు..

## ఆత్మీయ భరోసా అమలు చేయాల్సిందే

### - ఉపాధి పని ప్రదేశాలలో వ్యకాస సర్వే

కారేపల్లి, ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర) భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంటూ ఆశ చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భరోసా కల్పించడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం సింగరేణి మండలంలో ఉపాధి పని నిర్వహిస్తున్న ప్రదేశాలలో వ్యకాస సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా వ్యకాస నేత కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ

ఉపాధి హామీ జాబ్‌కార్డులు కలిగి భూమిలేని 22లక్షల మంది వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా అమలు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదికి అరకొరగా అమలు చేశారని విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వీబీజీ రాంజీ తో పేదలు ఉపాధి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ లో ప్రతి సారీ



నిధులు తగ్గించుకుంటూ వస్తుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు పరచి,విబిజీరాంజీ బిల్లుగా మార్పు చేసి కేంద్రం 60%నిధులు విడుదల చేసి మిగిలిన 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరాయించాలని చెప్పటం సరి కాదన్నారు. యూపీఏ-1 ప్రభుత్వం 2005లో చేసిన చట్టాన్ని యధార్థంగా కొనసాగించాలని ఆయన. డిమాండ్ చేశారు. ఎండల వేడి తీవ్రతతో ఉపాధి కూలీలు ఇబ్బంది పడుతున్నారని, పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటో పద్ధతిని ఎత్తివేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులను వెంటనే విడుదల చేయాలని,పని ప్రదేశంలో టెంటు, మంచినీళ్ల మెడికల్ కిట్టు తదితర వసతులు కలిపించాలన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధి హామీ పని ప్రదేశాల్లో చేపట్టిన సర్వేలో వెలుగులోకి వచ్చిన సమస్యలనీ పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్ష కార్యదర్శులు యనమనగండ్ల రవి,కేసగాని ఉపేందర్నా, నాయకులు పాసిని నాగేశ్వరరావు,చల్లా మల్లమ్మ, షేక్ సైదులు,కరపటి అరుణ,మద్దెల నాగయ్య, అన్నారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి అధికారులతో సమావేశం



ఆందోల్ ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం లో మంగళవారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన డాక్టర్ సారిక నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్.వి బి డి సి పి, ఎన్ పి సి సి హెచ్ హెచ్ ఎన్ టి ఈ పి సంబంధించిన కార్యక్రమాలు సభలో చర్చించారు. శిబిరాల తేదీలు సంబంధించి రోస్టర్ చర్చించారు సంకేతాలు లక్షణాలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో చంద్రశేఖర్, వైద్యులు సిబ్బంది సుదర్శన్ సుదర్శన్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి , కార్యదర్శి కే. ప్రభాకర్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 28,29 రోజులలో నియోజకవర్గ బిజెపి శిక్షణ తరగతులు

### బిజెపి రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 21 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ అసెంబ్లీ బిజెపి పార్టీ ప్రశిక్షణ తరగతులు ఇదివరకు అనుకొన్న మండలాల వారీగా కాకుండా కొత్తకొండ వేదికగా ఏప్రిల్ 28, 29 తేదీలలో హుస్నాబాద్,అక్కనపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల ప్రశిక్షణ తరగతులు ఒకేచోట మండలాల వారీగా నిర్వహించేందుకు హుస్నాబాద్ పట్టణంలో మంగళవారం రోజున నియోజకవర్గంలోని బిజెపి మండలాల అధ్యక్షులతో ప్రశిక్షణ నిర్వహణపై సమావేశం నిర్వహించి నిర్ణయించడం జరిగిందని బిజెపి గ్రామీణ అధ్యక్షుడు ముఖ్య సంపత్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండిట్ దిన్ దాయల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు జాతీయ పార్టీ నాయకత్వం ఈనెల 30.లోపుగా పూర్తిచేయాలని ఆదేశించిన నేపథ్యంలో మండలాల వారీగా నిర్వహిస్తే సమయం సరిపడే అవకాశం లేనందున మరోసారి సమావేశం అయి ఒకచోట అన్ని మండలాల ప్రశిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రశిక్షణ తరగతులకు ఆహ్వానితులు బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి, బిఎల్ఏ2,బిజెపి పార్టీ సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,వార్డు మెంబర్లు,మాజీ ప్రజాప్రతినిధులు,బిజెపి పార్టీ తరుపున పోటీచేసిన అభ్యర్థులు,మండల



పార్టీ కమిటీ,శక్తికేంద్రాల ఇంచార్జిలు,మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పార్టీ మరియు మోర్చాల కమిటీ బాధ్యతల్లో ఉన్న ప్రస్తుత మరియు మాజీ నాయకులు హాజరవుతారన్నారు. బీజేపీ నాయకులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ప్రశిక్షణ బాద్యులు ఖమ్మం వేంకటేశం, హుస్నాబాద్, అక్కనపేట, కోహెడ, చిగురుమామిడి, ఎల్కతుర్తి, బిందెవరపల్లి మండలాల బిజెపి అధ్యక్షులు బుక్యా సంపత్ నాయక్, రామంచ మహేందర్ రెడ్డి, జాలిగం రమేష్, పోలోజు సంతోష్, దంచనాల శ్రీనివాస్, మంతుర్తి శ్రీకాంత్ యాదవ్, శ్రీరామోజు శ్రీనివాస్, నాయకులు రాయికంటి చందు,అచ్చ రవీందర్, తగురపు లక్ష్మణ్,దొంగల వేణు, మ్యాకాల సురేందర్ రెడ్డి, పకీడే సంపత్, రాగుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నం చెరువు అలుగు నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం!

### – రూ. 9.80 కోట్లతో నాలా పనులు.. క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట్ డివిజన్ మల్లంపేట్ 'చిన్నం చెరువు' అలుగు నాలా సమస్యకు త్వరలోనే మోక్షం లభించనుంది. వరద నీటి ముంపుతో ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న స్థానికుల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం రూ. 9.80 కోట్లను కేటాయించింది. అయితే, ఈ నిర్మాణ క్రమంలో స్థానికులకు ఆస్తి నష్టం కలగకుండా, అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో పనులు చేపట్టేందుకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు.

ప్రజాప్రతినిధుల చొరవ – అధికారులతో సమీక్ష

ప్రతిపాదిత నాలా నిర్మాణం వల్ల తమ ఇళ్లకు, ఆస్తులకు నష్టం జరుగుతుందన్న స్థానికుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు హెచ్ఎండీఏ (ఎవీణూా), ఇరిగేషన్, మున్సిపల్, హైడ్రా (న్ణ=ూా) అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ముంపు ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, తలెత్తే సాంకేతిక సమస్యలపై ప్రత్యేక



సమావేశం నిర్వహించారు.

ముఖ్య అంశాలు... ఆదేశాలు: నష్ట నివారణే లక్ష్యం: ప్రతిపాదిత నాలా నిర్మాణం వల్ల గ్రామం లోపల ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉన్నందున, ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పాత నాలా పునరుద్ధరణ: గ్రామం శివారు నుంచి కాకుండా, పూర్వపు నాలా మార్గం ద్వారానే నీటి ప్రవాహ దిశకు అనుగుణంగా నిర్మాణం చేపట్టాలని సూచించారు. ?శాశ్వత పరిష్కారం: వర్షాకాలంలో కాలనీలు జలమయం కాకుండా ఉండేలా, వరద తీవ్రతను తట్టుకునే పటిష్టమైన డిజైన్లతో పనులు పూర్తి చేయాలన్నారు. అందరి ఆమోదంతోనే ముందడుగు: "ప్రజా ప్రయోజనాలే మాకు ముఖ్యం. గ్రామస్తుల ఆందోళన మాకు తెలుసు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులతో చర్చించి, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతాం" అని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ లేక్స్ విభాగం అధికారులు, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మాదాసు వెంకటేశం, అర్కల అనంతస్వామి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శామీర్ పేట హన్మంత్ రావు, ఎంబరి ఆంజనేయులు, విష్ణువర్ధన్ రెడ్డి, నాచారం మురళీ యాదవ్ మరియు పలు కాలనీల సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మన ఊరు, మన భద్రత, మన బాధ్యత...

### సీపీ సాయి చైతన్య..

### రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ ప్రివెన్షన్, డ్రగ్స్ నియంత్రణ, సీసీటీవీ కెమెరాల ఏర్పాట్లపై గ్రామ సర్పంచ్, కౌన్సిలర్ లకు అవగాహన..

బోధన్, ఏప్రిల్ 19(విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్ పరిధిలో కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, కౌన్సిలర్ లతో మన ఊరు, మన భద్రత,మన బాధ్యత అనే కార్యక్రమాన్ని నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నిజామాబాద్ సీపీ పి.సాయి చైతన్య విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు అరేవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఉ



ద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా నిర్వహించాలనే ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయాదారులు రోడ్డుపై ధాన్యం ఆరబెట్టినప్పుడు భద్రత కోన్లు, లేదా బకెట్ పెట్టి స్టిక్కర్లు అంటించాలని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్లు వాడకం నిషేధమన్నారు. ప్రతిఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు వాహనాల మధ్య తగినంత దూరం ఉండేటట్లు చూడాలని, యువత డ్రగ్స్ కు బానిస కాకుండా ప్రతీ ఒక్కరు వారిని గమనిస్తూ ఉండాలన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ కు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. కాబట్టి ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్ నిబంధన తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ ఇలియాస్, పట్టణ ఎస్.హెచ్.ఓ. వెంకటనారాయణ, బోధన్ రూరల్ సిఐ విజయబాబు, రుద్రూర్ సిఐ కృష్ణ, ఎం.వి.ఐ. శ్రీనివాస్, ఎన్.ఎస్.ఈ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాంబశివరావు, ఎన్.ఎస్.ఈ మెంబర్ దుష్యంత్, కొడాలి కిషోర్, బోధన్ రూరల్, పట్టణ ఎస్సైలు మచ్చేందర్, మనోజ్, రెంజల్ ఎస్సై చంద్రమోహన్,కోటగిరి ఎస్సై సునీల్,సర్పంచులు, కౌన్సిలర్లు వార్డు మెంబర్లు, ప్రజలు, పోలీస్ కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ముగిసిన శిక్షణ కార్యక్రమం...



బోధన్, ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర) : ఇండ్ల గణన, జన గణన కార్యక్రమంలో భాగంగా బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు మూడు రోజుల పాటు ఇచ్చిన శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఫీల్డ్ ట్రైనర్లు ఆర్. శివ కుమార్, బి. శివకుమార్‌లు ఎన్యూమరేటర్లకు, సూపర్ వైజర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఛార్జ్ ఆఫీసర్ మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, మేనేజర్ రమేష్, టీపీవో అడిషనల్ ఛార్జ్ ఆఫీసర్ వెంకటేష్, టీపీబీఓ సృజన్, సచిన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోతులు పట్టడానికి నూతన కౌన్సిలర్లు తమ ఆరు నెలల గౌరవ వేతనం సహాయం చేయాలి

**- బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 21: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రోజురోజుకు కోతుల సమస్య తీవ్రతరం అవుతున్నదని,అదేవిధంగా కుక్కల బెడదతో పట్టణవాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు తమ ఆరు నెలల గౌరవ వేతనం కోతులు పట్టడానికి సహాయం చేయాలని కోరారు. చాలామంది కౌన్సిలర్లు కోతులు తాము గెలిస్తే పట్టిస్తామని హామీ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. వారి గౌరవ వేతనం హుస్నాబాద్ మున్సిపల్ ఆదాయం నుండే చెల్లిస్తారని,అదేవిధంగా పాత పాలకవర్గానికి ఆరు నెలల గౌరవ వేతనం మున్సిపల్ నుండి చెల్లించ వలసి ఉందని వారి వేతనాన్ని కూడా ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ బడ్జెట్ లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా పరిస్థితులను అర్థం చేసుకుని పట్టణ ప్రజల కొరకు నూతన కౌన్సిలర్లు, చైర్మన్,వైస్ చైర్మన్ పాత పాలకవర్గం తమ గౌరవ వేతనం సహాయం చేయాలని బి ఎస్పీ పార్టీ పక్షాన మరియు ప్రజల పక్షాన కోరారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ

## ఐటిసి పి ఎస్ పి డి కర్మాగారంలో ఘోర ప్రమాదం

## -- డ్రైవర్ మృతి, గేటు వద్ద ఉద్రిక్తత...

బూర్గంపాడు మండలం ప్రతినిధి ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐటిసి పి ఎస్ పి డి కర్మాగారంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న ఫైర్ పైప్‌లైన్‌ను ఒక లారీ ఢీకొట్టడంతో ఘోర ప్రమాదం సంభవించింది.

ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు ఈ ఘటనలో లారీ డ్రైవర్ తంబీ మెడ వద్ద తీవ్రమైన గాయాలతో కుప్పకూలిపోయాడు.

తీవ్ర గాయాలతో ఉన్న అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికి, మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. గేటు వద్ద కుటుంబ సభ్యుల ఆందోళన డ్రైవర్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు మరియు ముసలిమడుగు గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఐటిసి గేటు వద్ద ధర్నాకు దిగిన గ్రామస్తులు.

మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి అంటూ నినాదాలు చేస్తున్నారు, కర్మాగారం ముందు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



ఘటన స్థలానికి అధికారులు

ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సంబంధిత అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని

ఘటనపై విచారణ ప్రారంభించారు, ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తున్నారు. పనికి వెళ్లిన డ్రైవర్... ప్రాణంతో కోల్పోయి తిరిగిర లోకానికి వెళ్లాలని ఆవేదన చెందుతున్న బాధితులు...

# ప్రజల ముంగిట మాజీ ఎమ్మెల్యే



**- సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూన శ్రీశైలం గౌడ్ అడుగులు**

**- షాపూర్ నగర్ నివాసంలో వినతుల వెల్లువ..**

**- అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణ పరిష్కారం**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. మంగళవారం షాపూర్ నగర్‌లోని ఆయన నివాసం జనసందోహంగా మారింది. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

వినతుల వెల్లువ - తక్షణ స్పందన

నియోజకవర్గంలోని పలు కాలనీల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, అంతర్గత రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యలపై స్థానికులు కూన శ్రీశైలం గౌడ్ కి వినతి పత్రాలను అందజేశారు. ప్రజల కష్టాలను ఓపికగా విన్న ఆయన, అక్కడికక్కడే సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత విభాగాల అధికారులతో ఫోన్లో మాట్లాడి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. కొన్ని అత్యవసర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

శుభకార్యాలకు ఆహ్వానాలు

సమస్యలతో పాటు, నియోజకవర్గంలోని పలువురు తమ ఇంట్లో జరిగే శుభకార్యాలకు రావాల్సిందిగా శ్రీశైలం గౌడ్ ని ఆహ్వానించారు. వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఆయన ఆహ్వాన పత్రికలను స్వీకరించారు."పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడటమే నా బాధ్యత. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల క్షేమమే నాకు ముఖ్యం."కూన శ్రీశైలం గౌడ్. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. తమ సమస్యలపై తక్షణమే స్పందిస్తున్న మాజీ ఎమ్మెల్యే తీరుపై స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పై దాడి...

బూర్గంపాడు మండల ప్రతినిధి ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర ) : గత కొన్ని నెలలుగా ఏదేచ్ఛగా మండలఅధికారులకు కనుసైగల్లో. అక్రమ ఇసుక రవాణ బ్రిడ్జి కింద ప్రతిరోజు అక్రమ ఇసుక రవాణా జాతరలా జరుగుతుంది. అని ప్రతిరోజు సుమారు 30 నుంచి 40 ట్రాక్టర్లకు యంత్రాల ద్వారా లోడ్ చేసి ఇసుక రవాణా చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని మండల పోలీస్ అధికారి ఫోన్ కూడా ఎత్తటం లేదని సారపాక ఉపసర్పంచ్ కన్నదారి. రమేష్ పాలకవర్గ సభ్యులు గత రాత్రి అక్రమ రవాణా ఆపుదామనే ప్రయత్నంలో బరితెగించిన ఇసుక మాఫియా అధికారులు అండతో పాలకవర్గం పై దాడి ప్రయత్నించారని చెప్పిన సారపాక ఉపసర్పంచ్.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే సహించేదిలేదు

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి**

యాదాద్రి ఏప్రిల్ 21 వలిగొండ (విజన్ ఆంధ్ర) ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి,జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన ఉపాధి కూలీల ధర్నా నిర్వహించిన అనంతరం ఎంపీడీవో మరియు ఏపీవో లకు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యల్లో భాగంగా మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ విబిజి రామ్ జి అనే పేరుతో నూతన చట్టాన్ని ఏర్పాటుచేసి దీనిలో కూలీలకు అనేక ఇబ్బందులు పెట్టే చర్యలను చేపడుతుందన్నారు గతంలో 90 శాతం నిధులను కేంద్రం భరిస్తూ 10 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించే విధంగా



ఉండేదని ప్రస్తుతం మారిన చట్ట ప్రకారం 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని 60 శాతం కేంద్రం భరించాలని నిబంధన కూలీలను పనులకు దూరం చేసే చర్య అన్నారు అదేవిధంగా కూలీలను పొమ్మన లేక పొగ పెట్టే విధంగా రెండుసార్లు ఫోటో తీసే విధానం తీసుకొచ్చి సిగ్నల్ పేరుతో కూలీలను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు వెంటనే ఈ పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజుల పని కల్పిస్తూ రోజు కూలి రూపాయలు 600 చెల్లించాలన్నారు మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న కూలీల, ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు కూలీలకు పని ప్రదేశాల్లో నీడ కోసం టెంట్ మంచినీరు, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 వెంటనే అందించాలని మహిళలకు ఇస్తానన్న 2500 ఇవ్వాలని ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న చెరువు పూడికలలో భాగంగా ఇటుక బట్టీలకు అమ్ముకుండా ఉపాధి హామీ కూలీల చేత పూడిక తీయించి మట్టిని రైతుల పొలాల్లో పోయాలని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాజుల ఆంజనేయులు,ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు శీలం ఇందిర,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,మండల ఉపాధ్యక్షులు భీమనబోయిన జంగయ్య, కొండూరు సత్తయ్య,మద్దెల శంకరయ్య, సుక్క స్వామి,బొడ్డు రాములు,నాయకులు చేగురి నరసింహ,పోలేపల్లి స్వామి, గంగాపురం వెంకటేశం, కొమ్ము స్వామి,జక్కల అంజయ్య,గోగు స్వామి,పాలెం ధనలక్ష్మి,కందుల నరసింహ,బోగారం చంద్రయ్య,నరసమ్మ,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మైసొల్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## మిషన్ భగీరథ గంగ వాటర్ లీకేజీకి చెక్

**- సిమ్రాన్ కలీం చొరవతో పైప్‌లైన్ మరమ్మతులు**

బెల్లంపల్లి, ఏప్రిల్ 21 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణం బెల్లంపల్లి బస్తీ 19వ వార్డులో మిషన్ భగీరథ గంగ వాటర్ పైప్‌లైన్ లీకేజీతో బస్తీ ప్రజలు గత రెండేళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై నీరు ప్రవహిస్తూ తాగునీటి సరఫరాలో అంతరాయం కలగడం ఈ సమస్యపై వార్డు కౌన్సిలర్ సిమ్రాన్ కలీం స్పందించి మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఇంజినీర్ లను సంప్రదించి సమస్యను పరిష్కరించాలని కోరడంతో మున్సిపాలిటీ సిబ్బంది రాజారాం ఆధ్వర్యంలో కార్మికులు లీకేజీని పైప్‌లైన్ మరమ్మతులు చేసారు సమస్య పరిష్కారానికి కృషి చేసిన కౌన్సిలర్మున్సిపల్ అధికారులకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

## మల్హర్ లో జనాభా గణన సామాగ్రి పంపిణీ... శిక్షణ పూర్తి

మల్హర్, ఏప్రిల్ 21 విజన్ ఆంధ్ర మల్హర్‌రావు మండల కేంద్రంలో జనాభా గణన ప్రక్రియలో భాగంగా మొదటి బ్యాచ్ పర్యవేక్షకులకు మరియు గణకులకు తహసీల్దార్ కె.రవి కుమార్ మంగళవారం సంబంధిత సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవి కుమార్ మాట్లాడుతూ.. జనాభా గణన అత్యంత కీలకమైన బాధ్యత అని, గణకులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. విధుల్లో ఎలాంటి అజాగ్రత్త వహించకుండా, నిబంధనల ప్రకారం వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. మొదటి బ్యాచ్‌కు కావాల్సిన కిట్లు, రికార్డులు మరియు ఇతర సామగ్రిని అందజేశామని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మండల స్థాయి సిబ్బంది , జనాభా గణన విధులకు ఎంపికైన సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ ను పరిశీలించిన సబ్ కలెక్టర్

బోధన్ ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) : బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డీఈ యోగేష్, ఇరిగేషన్ ఇంజినీర్లతో కలిసి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో మంగళవారం పట్టణంలోని పాండు చెరువును పరిశీలించారు. అమృత్ 2.0 పథకం కింద చేపట్టే పాండు చెరువు పునరుద్ధరణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ పనుల భాగంగా చెరువులోకి మురుగునీరు ప్రవేశించకుండా ఉండేందుకు, దానిని ఇప్పటికే ఉన్న డ్రైనేజ్ కాల్వలలోకి మళ్లించే చర్యలు చేపడుతున్నారు. అనంతరం అచన్‌పల్లి డంపింగ్ యార్డ్‌ను సందర్శించి, అక్కడ జరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులను పరిశీలించారు.

## బౌరంపేట్ స్నేక్ పార్కులో 'వాకింగ్ ట్రాక్' ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతి..**

**సానుకూలంగా స్పందించిన అటవీశాఖ!**

దుండిగల్, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): బౌరంపేట్‌లోని స్నేక్ పార్కులో స్థానిక ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు గళమెత్తారు. మంగళవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌లను నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు.

ప్రజాప్రతినిధుల తక్షణ స్పందన:

స్థానిక నేతల విన్నపంపై ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. వెంటనే మేడ్చల్ జిల్లా అటవీశాఖ అధికారితో ఫోన్లో మాట్లాడి, పార్కులో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును త్వరితగతిన చేపట్టాలని సూచించారు.

అటవీశాఖ అధికారికి సిఫారసు లేఖ అందజేత:

ఎమ్మెల్యే సిఫారసు లేఖను తీసుకుని బౌరంపేట్ ప్యాక్స్ (గాజులా) చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్వీ సురేందర్ రెడ్డి, సరుగారి ధర్మారెడ్డి, పల్పనూరి విష్ణువర్ధన్ రెడ్డిలు అటవీశాఖ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ సంబంధిత అధికారిని కలిసి వాకింగ్ ట్రాక్ అవశ్యకతను వివరించి లేఖను అందజేశారు.



త్వరలోనే ఏర్పాటు చేస్తాం -- అటవీశాఖ అధికారి:

వినతిపై స్పందించిన అటవీశాఖ అధికారి సానుకూలత వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులతో చర్చించి, పార్కులో పర్యావరణానికి విఘాతం కలగకుండా త్వరలోనే వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రజల హర్షం:

స్నేక్ పార్కులో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు అధికారులు హామీ ఇవ్వడం పట్ల స్థానిక వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ట్రాక్ అందుబాటులోకి వస్తే బౌరంపేట్ చుట్టుపక్కల కాలనీల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు.

## కార్పొరేట్ ఆగమనాన్ని అడ్డుకోవాలి



వాజేడు,ఏప్రిల్21(విజన్ ఆంధ్ర): క్షౌర వృత్తిలోకి కార్పోరేట్ ఆగమనాన్ని అడ్డుకోవాలని నాయి బ్రాహ్మణ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు జంపల రవీందర్ అన్నారు. మంగళవారం చెరుకూరు గ్రామంలో మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు ఆత్మగౌరవ పోరాటలతో పాటు ఆలయాలు, జాతరలలో ఉద్యోగాలు, తలనీలాల ఆదాయంలో వాటాల కోసం సిద్ధం కావాలన్నారు. త్వరలో ములుగు జిల్లా కేంద్రంగా జరిగే మహాసభ వేదిక కావాలని అన్ని సంఘాల రాష్ట్ర నాయకులు సిద్ధం కావాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మల్లికార్జున్, కార్యదర్శిగా రాజశేఖర్ ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సత్యనారాయణ, మధు, రాంబాబు, వెంకటేశ్వర్లు, సమ్మయ్య, శ్రీకాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## తోటపల్లి గాంధీనగర్ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 21 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి గాంధీనగర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రోజున హుస్నాబాద్ తహసిల్దార్ లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తోటపల్లి సర్పంచ్ బంక లక్ష్మి, గాంధీ నగర్ సర్పంచ్ పోలు సంపత్ ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రంలోనే వడ్లు అమ్ముకోవాలని దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని రైతులను కోరారు. ప్రజా ప్రభుత్వంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వం వడ్లకు మద్దతు ధర కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# నేటి అర్ధరాత్రి నుంచే 'చక్రం' ఆగనుంది!

**- ప్రభుత్వ మొండివైఖరిపై ఆర్టీసీ కార్మికుల గర్జన**

**- షాపూర్ నగర్ రౌండ్ టేబుల్ సమావేశంలో సమ్మె సైరన్.. మద్దతు ప్రకటించిన ఇతర సంఘాలు**

జీడిమెట్ల, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు సమరశంఖం పూరించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాసీన వైఖరిని నిరసిస్తూ, ఈ నెల 22 (బుధవారం) నుంచి రాష్ట్రవ్యాప్త సమ్మెకు వెళ్తున్నట్లు కార్మిక సంఘాల జేఏసీ స్పష్టం చేసింది. మంగళవారం అర్ధరాత్రి నుంచే మొదటి డ్యూటీ బస్సులు డిపోలకే పరిమితం కానున్నాయి. సోమవారం షాపూర్ నగర్‌లోని సిఐటియు కార్యాలయంలో స్టాఫ్ ఉ వర్కర్స్ ఫెడరేషన్, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రౌండ్ టేబుల్ సమావేశం'లో కార్మిక నేతలు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు.

చర్చలు లేవు.. పరిష్కారమూ లేదు! ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె. గీత, జేఏసీ కన్వీనర్ రాజు, సికింద్రాబాద్ రీజియన్ అధ్యక్షులు జి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..



సమ్మె గడువు దగ్గరపడుతున్నా ప్రభుత్వం చర్చల ఊసే ఎత్తకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025 మే 6న సమ్మెకు పిలుపునిచ్చినప్పుడు చర్చలు జరిపి నివారించిన ప్రభుత్వం, ఇప్పుడు మాత్రం కార్మికులను సమ్మె వైపు ఉసిగొల్పుతోందని విమర్శించారు. అధికారుల ఆంక్షలకు, బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, కార్మికుల ఐక్యతతో పోరాడితే ఆర్టీసీలో ఇదే చివరి సమ్మె అవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

వారి ప్రధాన డిమాండ్లు ఇవే..

ఆర్టీసీని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేయాలి. యూనియన్ల పునరుద్ధరణ వెంటనే జరగాలి.

2017 పీఆర్సీ బకాయిలతో పాటు, 2021, 2025 వేతన సవరణలను అమలు చేయాలి. రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలి.

కలిసివచ్చిన ఇతర సంఘాలు -- ప్రభుత్వానికి డెడ్ లైన్!

జేఏసీలో లేని ఇతర కార్మిక సంఘాలు కూడా ఈ సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించడం విశేషం. సోమవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, మంగళవారం మధ్యాహ్నంలోగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే, తాము కూడా 22 నుంచి విధులను బహిష్కరిస్తామని ప్రకటించారు.

డిపోల వద్ద ఉద్రిక్తత..

సమ్మెను అణచివేసేందుకు అధికారులు డిపోల వద్ద ఆంక్షలు విధిస్తున్నారని, కార్మికులను ఫోటోలు తీయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా సమ్మె జరిగి తీరుతుందని వారు స్పష్టం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎన్ఎంయు నాయకులు బాబు, సిఐటియు మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్, నాయకులు గోవర్ధన్, కనకయ్య, ఐఎఫ్టియు నాయకురాలు పద్మ, కె. శీను, బాషా, తిమ్మప్ప, కరుణాకర్, దుర్గానాయక్, రావుల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# బాలంపేట కేజీబీవీ స్కూల్ లో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన పరిగి "షీ" టీమ్ పోలీసులు

దౌల్తాబాద్ ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పోలీస్ స్టేషన్ పరిధి లోని బాలంపేట కేజీబీవీ స్కూల్ లో పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు మహిళలపై జరుగుతున్న నేరాలపై స్కూల్ విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.మహిళ పై జరుగుతున్న నేరాలు.నిర్భయ చట్టం, ఫోక్సో యాక్ట్ గురించి.100డయాల్, "షీ" టీమ్ నం -181. సీసీ కెమెరాలు.బాల్య వివాహాలు.బాల కార్మిక వ్యవస్థ.కమ్యూనిటీ పోలిసింగ్.మానవ అక్రమ రవాణా.మద్యపాన నిషేధం.బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు.గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం. సైబర్ క్రైమ్స్ నం:1930 పై .వివిధ అంశాలపై విద్యార్థిని లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్కూల్ ఎస్.ఓ జ్యోతి ,ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినిలు,మరియు "షీ" టీమ్ సభ్యులు బి.సావిత్రి పాల్గొన్నారు.

# పీఆర్టీయూ ముధోల్ మండల అధ్యక్షులుగా కొమ్ము శేఖర్ ఏకగ్రీవ ఎన్నిక



ముధోల్, ఏప్రిల్ 21, : విజన్ ఆంధ్ర పీఆర్టీయు తెలంగాణ నిర్మల్ జిల్లా అధ్యక్షులు చక్రాల హరిప్రసాద్ అనుమతితో, ప్రధాన కార్యదర్శి సిహెచ్ నాగేష్ కుమార్ అధ్యక్షతన సాంఘిక సంక్షేమ గురుకులం ముధోల్ లో జరిగిన కార్యక్రమంలో ముధోల్ మండల అధ్యక్షులుగా కొమ్ము శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముధోల్ మండల అధ్యక్షులుగా కొమ్ము శేఖర్ మాట్లాడుతూ... మండలంలో పీఆర్టీయూ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. మండలంలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులతో సమన్వయంగా పనిచేస్తానని అనరు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి సాయి కృష్ణ , రాష్ట్ర ఉపాధ్యాక్షులు పెద్దకాపు సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ , ఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకటేష్, క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిపాదిత పరిహార అటవీ భూమిని పరిశీలించిన రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్



మైదుకూరు, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) మైదుకూరు మండలం లోని నంద్యాలం పేట గ్రామంలో ప్రతిపాదిత పరిహార అటవీ భూమిని బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్, సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి, కడప అటవీ డివిజన్ అధికారి శ్రీ సంకీత్ సునీల్ గరూడ్ లతో కలిసి సంయుక్తంగా పరిశీలించారు ఈ తనకి కార్యక్రమంలో మైదుకూరు తహసిల్దార్ రాజ సింహం నరేంద్ర, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి టి రఘురామయ్య, ప్రొద్దుటూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎం హేమాంజలి, అదేవిధంగా మైదుకూరు మండలానికి చెందిన రెవెన్యూ మరియు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ బలరామిరెడ్డి మృతి

పోరుమామిళ్ల, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) పోరుమామిళ్ల ప్రాంతానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బహుముఖ ప్రజ్ఞాశాలి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడిన కలం యోధుడు యువ జర్నలిస్టులకు మార్గదర్శకుడుగా నిలిచిన మద్ది కాయల బలరామిరెడ్డి అనారోగ్యంతో కడప ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందని చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటు తో మరణించాడని తెలిసింది ఈ విషయం తెలియడంతో నియోజకవర్గంలోని పాత్రికేయులు మరియు బంధువులు, శ్రేయోభిలాషులు అందరూ ఎంతో ఆవేదనకు లోనయ్యారు మంచి వ్యక్తి సహృదయుడు అందరితో కలుపుగోలుగా ఉంటూ ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరిస్తూ ఉండిన వ్యక్తి ఇప్పుడు అకస్మాత్తుగా మరణించడంతో ఈ వార్తను జీర్ణించుకోలేకపోయారు. బలరాంరెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు నిరంతరం ప్రజా సమస్యలపై అలుపులేని పోరాటం చేసి ప్రజల సమస్యలే ధ్యేయంగా ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడంలో ముందు వరుసలో ఉన్న సోదరుడు మద్ది కాయల బలరాం రెడ్డి మృతి ఎంతో బాధాకరమని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలతో కలుపుగోలుగా ఉంటూ నూతనంగా జర్నలిజంలోకి వచ్చే వారికి తగిన సూచనలు సలహాలు ఇస్తూ వారిని ప్రోత్సహించేవాడని ఆయన అన్నారు ఈ సందర్భంగా బలరామిరెడ్డి కుటుంబానికి తన సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు

# చక్రధర్ ను సన్మానించిన డీసీసీ బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో బద్వేలు పట్టణానికి చెందిన చక్రధర్ బద్వేల్ పట్టణంలోని గౌతమ్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ప్రథమ స్థానం సాధించిన రెడ్డివారి చక్రధర్ (1000/988) మార్కులు సాధించి ప్రథమ స్థానం సాధించాడు ఈ సందర్భంగా కడప డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి విద్యార్థి చక్రధర్ ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయానికి కారకులైన గౌతం జూనియర్ కళాశాల అధ్యాపకులు మరియు తల్లిదండ్రులు వెంకట్రామయ్య, రంగ లక్ష్మమ్మలను, అభినందించారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు అనంతరం జీవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ చక్రధర్ మంచి మార్కులు సాధించి నందుకు



ప్రోత్సాహకంగా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు చక్రధర్ బోవిళ్ళ వారి పల్లె గ్రామానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చారని దీనికి మాకు అందరికీ గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు

# పెద్ద దస్తగిరి హత్య కేసుతో నా భర్తకు ఎలాంటి సంబంధం లేదు బండి దీప్తి

కడప, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) కడప నగరంలో జరిగిన పెద్ద దస్తగిరి హత్య కేసుతో నా భర్త బండి నిత్యానంద రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని బండి దీప్తి మంగళవారం అంగడి వీధిలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె తెలిపారు పెద్ద దస్తగిరితో నా భర్తకు ఎంతో సాన్నిత్యం కలదని ఇది కేవలం కుట్ర పూర్వకంగా మా భర్త పై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చేస్తుందని. నిత్యానంద రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాడని ఆమె తెలిపారు పెద్ద దస్తగిరి ఇంటిలో ఉన్న డాక్యుమెంట్స్ తో నా భర్తకు ఎటువంటి సంబంధం లేదని నాకు తెలియకుండా నా భర్తకు ఎటువంటి అక్రమ ఆస్తులు లేవని రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం పెద్ద దస్తగిరి హత్య కేసు నా భర్త పై మోపుతోందని ఆమె ఆరోపించారు ఇది ఒక పొలిటికల్ కేసుగా అధికారులు చూడకుండా సాధారణ కేసులాగ అధికారులు చూడాలన్నారు అదేవిధంగా పెద్ద దస్తగిరి హత్య



కేసును పరిశీలిస్తున్న పోలీసు అధికారిపై మాకు నమ్మకం లేదని అందువలన మా భర్త భయపడి ఇంటికి రావడం లేదని ఆయన ఇంటికి వస్తానే మేము పోలీసులు వద్ద వచ్చి హాజరవుతామని ఆమె తెలిపారు

# రైతుభరోసా పై రైతుల అసంతృప్తి

- కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న విమర్శలు
- ఎకరాకు 15 వేల హామీ ఏమైంది
- మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు జగదీశ్వర్

జహీరాబాద్ ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుభరోసా పథకంపై రైతుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వ కాలంలో రైతులకు సకాలంలో అందిన ఆర్థిక సహాయం, ప్రస్తుతం ఆలస్యం కావడంతో పాటు ఎకరాకు కేవలం రూ.6,000 మాత్రమే అందజేయడం, అమలు విధానంలో మార్పులు రావడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు చెబుతున్న వివరాల ప్రకారం, ఈ సీజన్‌కు సంబంధించిన రైతుభరోసా డబ్బులు ఇంకా చాలా మందికి జమ కాలేదని, వ్యవసాయ పనులు ప్రారంభించాల్సిన సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. ముఖ్యంగా విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి డబ్బుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. ఝరాసంగం మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు జగదీశ్వర్ మాట్లాడుతూ... "మునుపటి ప్రభుత్వం సమయంలో రైతుబంధు డబ్బులు ముందుగానే వచ్చేవి. ఇప్పుడు ఆలస్యం కావడం వల్ల అప్పులు చేయాల్సి వస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికి ఎకరాకి రూ.15,000 ఇస్తానని చెప్పి, కేవలం రూ. 6,000 ఇచ్చి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ తీరు మారకుంటే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం వర్గాలు మాత్రం ఈ ఆరోపణలను ఖండిస్తున్నాయి. పథకాన్ని మరింత పారదర్శకంగా, అర్హులైన రైతులకు మాత్రమే అందేలా మార్పులు చేస్తున్నామని, త్వరలోనే అన్ని అర్హుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని పేర్కొంటున్నారు. వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతూ, రైతుబంధు వంటి పథకాలు సకాలంలో అమలు అయితేనే రైతులకు నిజమైన లాభం చేకూరుతుందని సూచిస్తున్నారు. ఆలస్యాలు తగ్గించి, స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేస్తే రైతుల అసంతృప్తి తగ్గే అవకాశం ఉందని అంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల నుంచి వస్తున్న అభిప్రాయాల నేపథ్యంలో, ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుంటుందా అనే దానిపై ఆసక్తి నెలకొంది.

# నేడు ఉట్నూరులో 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' ను ప్రారంభించనున్న మంత్రి జూపల్లి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర) : ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' ను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం గోండుగూడ లో బుధవారం 6 గంటలకు జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.

గతంలో ఉట్నూరు మండలం కుమ్మరికుంటలో పర్యటించిన సందర్భంలో, అక్కడి ఆదివాసీలతో ముచ్చటించిన మంత్రి.. "మిమ్మల్ని హైదరాబాద్‌కు తీసుకెళ్లి, అక్కడి అభివృద్ధిని, చారిత్రక కట్టడాలను చూపిస్తాను" అని హామీ ఇచ్చారు. తన ఆలోచనల నుంచి పుట్టిన వినూత్న కార్యక్రమానికి 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' పేరుతో కార్యరూపం దాల్చనుంది. బుధవారం ఉదయం 6 గంటలకు ఉట్నూరు మండలం గొండుగూడలో జెండా ఊపి ఈ విజ్ఞాన యాత్రను మంత్రి జూపల్లి స్వయంగా లాంఛనంగా ప్రారంభించనున్నారు.

కేవలం పర్యాటక ప్రదేశాలను చూడటమే కాకుండా, ఆదివాసీలు ప్రపంచ పోకడలను, ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వారసత్వాన్ని దగ్గరగా గమనించాలన్నది మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన సంకల్పం. ఉట్నూరు ప్రాంతానికి చెందిన సుమారు 650 మంది ఆదివాసీలు హైదరాబాద్ ను సందర్శించనున్నారు. రివర్స్ టూరిజం లో భాగంగా ఆదివాసీల సంస్కృతికి - నగర నాగరికతకు మధ్య వారధిని నిర్మించాలన్న ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు

**ఈ నెల 22 నుంచి 26 వరకు మొదటి విడత పర్యటన**

ఈ విజ్ఞాన యాత్రను మొత్తం మూడు విడతలుగా రూపకల్పన చేశారు. ఏప్రిల్ 22 నుంచి 26 వరకు సాగే ఈ పర్యటనలో ఒక్కో బ్యాచ్‌కు 200 నుండి 250 మంది చొప్పున మూడు బ్యాచ్‌లుగా హైదరాబాద్‌ను సందర్శిస్తారు. వీరి సౌకర్యార్థం మంత్రి ఆదేశాల మేరకు 5 ప్రత్యేక ఏసీ బస్సులను పర్యాటక శాఖ సిద్ధం చేసింది.

**సందర్శించే ప్రాంతాలు ఇవే**

హైదరాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం, చార్మినార్, గోల్కొండ కోట, తారామతి బరాదరి, లుంబినీ పార్క్, శిల్పారామం వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలను వీరు సందర్శించనున్నారు.

ఆదివాసీ అతిథిలకు బస, భోజన వసతులలో ఎటువంటి లోటు రాకుండా చూడాలని ఇప్పటికే మంత్రి అధికారులను ఆదేశించారు. చారిత్రక కట్టడం తారామతి బరాదరిలో వీరికి బస ఏర్పాటు చేశారు.

## హిందూ సంస్కృతి ని కాపాడటం అందరి బాధ్యత . కంఠేశ్వర్ హిందూ సమ్మేళనంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్ ఏప్రిల్ 21 :( విజన్ ఆంధ్ర) హిందూ సంస్కృతిని కాపాడటం ప్రతి హిందువు బాధ్యత అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని కంఠేశ్వర్ ఆలయం లో మంగళవారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సమాజంలో కొన్నిసార్లు చిన్న విభేదాలతో కులం , ప్రాంతం, భాష మనల్ని విడదీస్తున్నాయన్నారు. ఇవి హిందూ సమాజానికి బలహీనతలు కావాలి అన్నారు. అలాగే ఆర్ ఎస్ ఎస్ నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనాల్లో వక్తలు చెబుతున్న మాటలను శ్రద్ధగా విని పాటించాలన్నారు. కార్యక్రమంలో వక్త కల్పగురి ప్రభుకుమార్, పలుగుట్ట ఆశ్రమ కేదారానంద స్వామీజీ, సేవికా సమితి బౌద్ధిక్ ప్రముఖ్ కల్పన, హిందూ సమ్మేళనం కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి నాగోళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.



## గోరక్షా ప్రముఖ్ దాత్రిక రమేష్‌కు 'ధర్మయోధ' బిరుదు ప్రదానం

నిజామాబాద్ ఏప్రిల్21:( విజన్ ఆంధ్ర) ?భారత్ నేషనలిస్ట్ ఫోరం మరియు హిందూ ధర్మ ప్రచార సమితి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాలు భాగ్యనగరంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో భాగంగా భైరములగూడలోని మెడిసిటీ హాస్పిటల్ పక్కన ఉన్న సువర్ణ భారతి గోశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇందురుకు చెందిన విశ్వహిందూ పరిషత్ గోరక్ష ప్రాంత కృషి ప్రముఖ్ దాత్రిక రమేష్‌ను ఘనంగా సత్కరించారు. గోమాత రక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తూ, గోరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయన సేవలను గుర్తించి 'ధర్మయోధ' బిరుదును ప్రదానం చేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక వక్త బ్రాహ్మశ్రీ పసర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ, విశ్వహిందూ పరిషత్ దక్షిణ భారత గోరక్ష ప్రముఖ్ తుమ్మగోటి యాదగిరి రావు మరియు ఆంధ్రప్రదేశ్ దేవాలయాల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు శ్రీ బస్వరాజు కర్నూల్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గోసంరక్షణ కోసం దాత్రిక రమేష్ చేస్తున్న పోరాటం అభినందనీయమని, హిందూ ధర్మ ప్రచారంలో గోమాత ప్రాముఖ్యతను చాటిచెప్పడంలో ఆయన పాత్ర కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆధ్యాత్మిక వేత్తలు, గోప్రేమికులు మరియు హిందూ ధర్మ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవాలను విజయవంతం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### - అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

నిజామాబాద్ ఏప్రిల్ 21:( విజన్ ఆంధ్ర) పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ వెల్లడించారు.

పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ కలెక్టరేట్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 22 ఏప్రిల్ న ధరిత్రీ దినోత్సవంను పురస్కరించుకొని అవగాహన పోస్టర్ ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, పర్యావరణ సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్ల పెంపకం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చాంబర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోస్టర్‌లో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ముఖ్య అంశాలు, సందేశాలు, సేంద్రీయ ఎరువుల వినియోగం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం వంటి సూచనలు ప్రతిబింబించబడ్డాయి.

ఈ పోస్టర్‌ను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల వద్ద ప్రదర్శించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి ప్రజల్లో చైతన్యం పెంచేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి కే గంగా కిషన్, డీఎస్పీ ఈగల్ సోమనాథం, డిఐఈఓ రవికుమార్, డాక్టర్ రవితేజ, ఎఫ్ ఆర్ వో సంజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పగడ్బందీగా జనగణన నిర్వహించాలి

### బంగారు పాల్యం తాసిల్దార్ షబ్బీర్ భాష

బంగారు పాల్యం ఏప్రిల్ 21 విజన్ ఆంధ్ర ప్రతినిధి బంగారుపాళ్యం మండల కేంద్రంలో హై స్కూల్ నందు జరుగుతున్న జనగణ ట్రైనింగ్ క్లాస్ లో ఎలిమినేటర్ మరియు సూపర్వైజర్లకు బంగారుపాళ్యం తాసిల్దార్ షబ్బీర్ భాష తగు సూచనలు సలహాలు ఇచ్చారు 2011లో జరిగిన తరువాత అతిపెద్ద జనగణన 20 27 సంవత్సరంలో జరుగుతున్నదని ఈ జనగణ ముఖ్యంగా సాంకేతిపరంగా జరుగుతుందని ఈ జనగణన పాల్గొనే సిబ్బంది ప్రతి ఇంటి దగ్గరికి పోయి వారి సమాచారం సేకరించవలసిన అవసరం ఉన్నదని, ఇంటిలోని వ్యక్తులు గాని మీ మీ సమాచారాన్ని మీ ఫోన్ లెండి ఎన్రోల్మెంట్ చేసుకోవచ్చని మీ సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని జనగణ సమాచారం ముఖ్య ఉద్దేశం ప్రతి మనిషికి సమాచారం ఇవ్వాలని ముఖ్యంగా వలస కార్మికులు వలస పోయే ప్రజలు వారి దగ్గరకే పోయి వారి సమాచారం సేకరించవలసిన అవసరం మనకు ఉన్నదని ప్రతి ఒక్కరూ ప్రజలతో మర్యాదగా మర్యాదగా ప్రవర్తించాలని మనం వారి సమాచారాన్ని మనం సున్నితంగా సేకరించాలని, ముఖ్యంగా మండలంలోని ప్రధానమైన గ్రామాల్లో దండోరా మూలకం గాను ఈ విషయం ప్రజలకు తెలియవలసిన అవసరం మన అందరి బాధ్యతని ఆయన తెలియజేశారు. ఫస్ట్ బ్యాచ్ పూర్తయినదని రెండో బ్యాచ్ జరుగుతున్నదని ఈ ట్రైనింగ్ నందు సాంకేతిక పరంగా ఎలా సమాచారం సేకరించాలని సిబ్బందికి తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు- ఇంకనూ మండలంలోని ఉద్యోగులు మరియు వాలంటీర్లను ఈ కార్యక్రమంలో పాలుపంచుకొనుటకు ప్రణాళికల సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు

## పేద రోగులకు అండగా నిలుస్తూ ఎల్ఓసి పత్రాలు అందజేత



నిజామాబాద్ ఏప్రిల్21 :( విజన్ ఆంధ్ర) పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని అవసరమైన వారికి నిమ్స్ లో ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం పలువురికి ఎల్ వోసీ పత్రాలు అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నియోజక వర్గంలో అర్హులైన పేదలకు ఎల్ వోసీ ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని గాయత్రి నగర్ కు చెందిన పెంటయ్య నరాల సంబంధిత వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే సబ్బని శ్రీనివాస్ మూత్ర పిండాల సంబంధిత వ్యాధితో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ఇరువురికి ఎల్ వోసీ లు అందజేశామన్నారు. పార్టీలకతీతంగా ప్రజల ప్రాణాలను కాపాడటమే తన కర్తవ్యం అని పేర్కొన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రోగికి తక్షణ సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## లోకారి కే మినీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గాదిగూడ, ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర ):మండలంలోని లోకారి కే మినీ గురుకులం బాలికల పాఠశాలలో 2026-27 విద్య సంవత్సరానికి 1వ 5వ తరగతిలో ప్రవేశాల కోసం మినీ గురుకుల బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరాయ్ ఒక ప్రకటనలో తెలిపారు.1వ తరగతిలో 30 సీట్లు 5వ తరగతిలో 18(బాలికలు) ఖాళీలు ఉన్నట్లు వెల్లడించారు.ఆసక్తగల గిరిజన విద్యార్థులు ఈ నెల 18 నుంచి మే 5వ తేదీ లోపు దరఖాస్తులతో పాటు ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్, 2 పాస్ ఫోటోలు,కుల ధ్రువీకరణ పత్రాలను పాఠశాలలో అందచేయాలని సుంచించారు. ఎంపికలో సొంత మండలానికి చెందిన వారికే ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మే 11న ఐటీడీఏ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో ఎంపిక ఉంటుందని తెలిపారు.

# "అక్షయ తృతీయ సందర్భంగా స్కోప్ సంస్థ జిల్లా యంత్రాంగంతో కలిసి బాల్య వివాహాల నివారణకు "విజిలెన్స్ డే" ను నిర్వహించింది"



సంగారెడ్డి, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) అక్షయ తృతీయ సందర్భంగా విజిలెన్స్ డేను నిర్వహించింది. బాల్య వివాహాల నిరోధక అధికారులైన సి ఎం పి ఓ లు , ఆశా యూనిట్లు కూడా ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ, జిల్లాల వ్యాప్తంగా బాల్య వివాహాలను అరికట్టేందుకు తమ మద్దతును వ్యక్తం చేశాయి.

స్కోప్, జిల్లా యంత్రాంగం, పంచాయతీలు, పాఠశాలలు మరియు మత నాయకులతో కలిసి బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలను పాఠశాలలు, గ్రామాలు, పంచాయతీల్లో నిర్వహించారు.

ఈ కార్యక్రమాల ద్వారా వేలాది మంది ప్రజలకు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రమాణాలు చేయించారు. ముఖ్యంగా అక్షయ తృతీయ వంటి శుభదినాలు, వివాహాల సీజన్లలో ప్రత్యేక నిరోధక చర్యలను ప్రభుత్వం, యంత్రాంగం సహకారంతో చేపడుతోంది. స్కోప్ సంస్థ, దేశవ్యాప్తంగా 250కి పైగా సంస్థలతో కలిసి పనిచేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) నెట్వర్క్లో భాగస్వామి సంస్థగా ఉంది.

ఈ ప్రచార కార్యక్రమాల విజయంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ స్కోప్ ఎన్ జి ఓ డైరెక్టర్ డా. బండి సాయన్న మాట్లాడుతూ, "బాల్య వివాహం ఒక తీవ్రమైన నేరం. అక్షయ తృతీయ వంటి శుభ సందర్భాల పేరుతో లేదా మతపరమైన కారణాలతో దీనిని సమర్థించలేము. జిల్లా యంత్రాంగం, పౌర సమాజ సంస్థల అప్రమత్తత వల్ల ఈ రోజున జరిగే బాల్య వివాహాల సంఖ్య గణనీయంగా తగ్గింది. అయితే ఈ ఆచారాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది" అన్నారు.

ఇంకా ఆయన మాట్లాడుతూ, కొన్ని సంవత్సరాల క్రితం వరకు బాల్య వివాహం బాల్య వివాహ నిరోధక చట్టం (పి సి ఎం ఏ), 2006 ప్రకారం శిక్షార్హమైన నేరమని చాలా మందికి తెలియదన్నారు. ఈ చట్టం ప్రకారం, ఇలాంటి వివాహాలలో పాల్గొనడం లేదా సేవలు అందించడం చేసిన వారిపై రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు. ఇందులో పెళ్లి కూతురు కుటుంబ సభ్యులు మాత్రమే కాకుండా, కేటరింగ్ సిబ్బంది, డెకరేటర్లు, స్వీట్లు తయారు చేసే వారు, పూల వ్యాపారులు, బ్యాండ్ కళాకారులు, ఫంక్షన్ హాల్ యజమానులు, అలాగే పెళ్లిని నిర్వహించే పూజారులు, మౌల్వీలు కూడా శిక్షార్హులుగా పరిగణించబడతారు.

అయితే, ఇటీవల నిర్వహించిన విస్తృత అవగాహన కార్యక్రమాల వల్ల పరిస్థితి మెరుగుపడింది. ప్రజలు ఇప్పుడు బాల్య వివాహాల గురించి సమాచారం అందిస్తూ, ప్రభుత్వ యంత్రాంగం కూడా వెంటనే చర్యలు తీసుకుంటోంది. ఇది ఒక ముఖ్యమైన మార్పుగా భావించవచ్చు. 2030 కంటే ముందే ఈ జిల్లాలను బాల్య వివాహ రహితంగా మార్చగలమనే నమ్మకం వ్యక్తమవుతోంది.

జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ, 250కి పైగా భాగస్వామి సంస్థలతో కలిసి దేశవ్యాప్తంగా 450కి పైగా జిల్లాల్లో బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రచారం నిర్వహిస్తోంది. ఇప్పటివరకు ఈ నెట్వర్క్ ఐదు లక్షలకు పైగా బాల్య వివాహాలను అడ్డుకుంది.



## ఘనంగా అంగన్వాడీ గ్రాడ్యుయేషన్ కార్యక్రమం

### - పోషకాహారంపై పరిశీలన

### - సర్పంచ్ కాశగోని వెంకటయ్య

చింతపల్లి, ఏప్రిల్ 21 విజన్ ఆంధ్ర ప్రతినిధి : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర నగర్ అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ అంగన్వాడీ కేంద్రాల చైర్మన్, సర్పంచ్ కాశగోని వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదల కోసం పోషకాహారం కీలకమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. పిల్లల పోషణపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అధికారుల మాట పట్టింపు లేకుండా ఇష్ట రాజ్యంగా ఇసుక తరలింపు..!

### - అక్రమ ఇసుక ట్రాక్టర్ను పట్టివేశారు

చౌటకూర్ ఏప్రిల్ 21( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలంలోని కేంద్రంలోని మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను మంగళవారం తెల్లవారుజామున పట్టివేశారు. పంట పొలాల మధ్యలో దాక్కుని రాత్రి సమయంలోనే ఈ అక్రమ కార్యకలాపం జరుగుతుంటే, ట్రాక్టర్ బేరింగ్లు పోవడంతో అక్కడే ఆగిపోయింది. పొలాలకు వెళ్లిన స్థానికులు దీనిని గమనించి వెంటనే అధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఆర్ఐ ప్రమోద్ కుమార్ వెంటనే ఆ ట్రాక్టర్ను సీజ్ చేశారు. ఈ ట్రాక్టర్ను పుల్కల్ పోలీస్ స్టేషన్కు తరలించనున్నారు. అధికారుల మాట పట్టింపు లేకుండా, ఇష్ట రాజ్యంగా మంజీరా నది నుంచి అక్రమ ఇసుక తరలింపు జరుగుతున్న ఈ సంఘటన స్థానికులలో కలిగించిన కలకలం ఎక్కువగా పెరిగింది. రాత్రి వేళల్లోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయి కాబట్టి, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో అందరూ చూస్తున్నారు.మంజీరా నది ప్రాంతంలో ఇలాంటి అక్రమ ఇసుక తరలింపు కొనసాగుతుంటే, పర్యావరణానికి, స్థానిక పొలాలకు నష్టం సంభవిస్తోంది. అధికారులు ఈ ఇష్ట రాజ్యాన్ని ఎంత త్వరగా అరికట్టగలరో అందరూ ఎదురుచూస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యాభివృద్ధికి కొండగట్టులో ప్రత్యేక పూజలు

కొడిమ్యాల , ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర ) ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ నాయకులు కొండగట్టు ఆంజనేయ స్వామి క్షేత్రంలో ఆంజనేయ స్వామిని దర్శించుకొని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల ఆయన సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో ఆయన ఆరోగ్యం కుదుటపడాలని భక్తితో ప్రార్థనలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు మొగిలిపాలెం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తడగొండ నర్సింగ్ బాబు, మల్యాల మండల నాయకులు దూడం శ్రీనాథ్, కనకట్ల శ్రీనివాస్, మహమ్మద్ షాబీర్, కైర లక్ష్మణ్, జక్కని అఖిల్, జంగవేణి రాజు, స్టేట్ యూత్ కమిటీ మెంబర్ చిలివేరి సాయి, కాయిత రమేష్, శ్యామ్, ఒడ్నాల సాయి, అయిలాపురం సాయికృష్ణ, మద్దివేణి సాయికుమార్, మారంపెల్లి రాజు, గుడ్ల వాసు, వీరబత్తిని సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన భద్రత - మన బాధ్యత

### - బోధన్లో అవగాహన సదస్సు నిర్వహణ

### -రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: నిజామాబాద్ సీపీ పి. సాయి చైతన్య



నిజామాబాద్ ఏప్రిల్21:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "మన ఊరు – మన భద్రత – మన బాధ్యత" అనే ముఖ్యమైన అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం బోధన్లోని లయన్స్ క్లబ్లో నిర్వహించారు. "అరైవ్ అలైవ్ -- 2026" (ఝుతీ-తీఱఙవ ూశ్రీఱఙవ -- 2026) ప్రచారంలో భాగంగా రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నియంత్రణ మరియు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతపై ఈ సదస్సు దృష్టి సారించింది.

?నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, బోధన్ డివిజన్కు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు, కౌన్సిలర్లను ఉద్దేశించి ప్రసంగించారు. పౌరులలో సామాజిక బాధ్యతను పెంపొందించడానికి తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కమిషనర్ తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో సున్నా ప్రమాదాలు జరుగుతున్న ఏకైక దేశం ఫిన్లాండ్ అని ఆయన పేర్కొంటూ, ప్రాణనష్టాన్ని నివారించడానికి, ముందస్తు భద్రతా చర్యలు అత్యవసరమని నొక్కి చెప్పారు.

?తన ప్రసంగంలో సీపీ సాయి చైతన్య రైతులకు పలు సూచనలు చేశారు. ప్రధాన రహదారులపై ధాన్యం ఆరబోసే సమయంలో సేఫ్టీ కోన్లు లేదా రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు ఉన్న బకెట్లను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని కోరారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్లు వాడటాన్ని కఠినంగా నిషేధించాలని, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించాలని మరియు 'డిఫెన్సివ్ డ్రైవింగ్' పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు. అతివేగం, క్రమశిక్షణ లేకపోవడం మరియు అలసట వంటి అంశాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలని కమిషనర్ విశ్లేషించారు.

?అదేవిధంగా, యువత మాదకద్రవ్యాలకు మరియు ఆన్లైన్ బెట్టింగ్లకు బానిసలవుతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ, స్థానిక నాయకులు వారిని గమనిస్తూ సరైన మార్గదర్శకత్వం చేయాలని కోరారు. పరిస్థితి యొక్క తీవ్రతను వివరిస్తూ ఆయన కొన్ని గణాంకాలను వెల్లడించారు. 2020లో కోవిడ్-19 రెండు దశల్లో సుమారు 200 మంది మరణించగా, 2025లో జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 302 మంది మరియు హత్యల వల్ల 47 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ గణాంకాలు రోడ్డు ప్రమాదాలే ప్రాణనష్టానికి ప్రధాన కారణమని నిరూపిస్తున్నాయని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ప్రాణాలను కాపాడుకోవడానికి అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

?ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, బోధన్ మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి తూము పద్మ శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బోధన్ టౌన్ ఎస్హెచ్ఓ వెంకటనారాయణ, గ్రామీణ సీఐ విజయ్ బాబు, రుద్రూర్ సీఐ శ్రీకృష్ణ, బోధన్ ఎంపీఓ శ్రీనివాస్, ఎన్ఎస్సీ కార్యవర్గ సభ్యులు సాంబశివరావు, ఎన్ఎస్ఈ సభ్యులు దుష్యంత్, కోడాలి కిషోర్ హాజరయ్యారు.

?క్షేత్రస్థాయి సిబ్బందిలో బోధన్ రూరల్ ఎస్ఐ మచేందర్, టౌన్ ఎస్ఐ మనోజ్, రెంజల్ ఎస్ఐ చంద్రమోహన్, కోటగిరి ఎస్ఐ సునీల్ పాల్గొన్నారు. సర్పంచ్లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, సాధారణ ప్రజలు మరియు పోలీస్ సాంస్కృతిక సారథి బృందం క్రియాశీలకంగా పాల్గొని, సురక్షిత సమాజం కోసం అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ముగిసింది.

# బీసీ సంక్షేమ శాఖలో రెగ్యులర్ ఏబిసిడబ్ల్యూఓ నీ నియమించాలి

**-ఒక్క అధికారికి ఇన్ని బాధ్యతలా**

**-నిబంధనలకు నీళ్లు - పర్యవేక్షణ శూన్యం**

**-డి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామ్ చరణ్ తేజ్.**

కొత్తగూడెం ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులతో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామ్ చరణ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖలో రెగ్యులర్ ఏబిసిడబ్ల్యూఓ ని నియమించాలన్నారు. సంక్షేమ హాస్టల్లో రెగ్యులర్ ఏబిసిడబ్ల్యూఓ లేకపోవడం వలన పర్యవేక్షణ పూర్తిస్థాయిలో జరగడం లేదన్నారు. ప్రస్తుతం ఎఫ్ఏసి ఏబిసిడబ్ల్యూఓ గా విధులు నిర్వహిస్తున్నటువంటి భద్రాచలం పట్టణంలోని ప్రీమెట్రిక్,పోస్ట్ మెట్రిక్ వార్డెన్ గారు జిల్లాలోని హాస్టల్స్ రెగ్యులర్ విసిటింగ్,విద్యార్థులతో మాట్లాడడం పర్యవేక్షణ పూర్తిస్థాయిలో జరగడం లేదన్నారు. మణుగూరు,పినపాకభద్రాచలం,అశ్వారావుపేట ఏజెన్సీ మండలాల్లో విద్యార్థులకు పూర్తిస్థాయిలో మెనూ అందక,అధికారుల పర్యవేక్షణ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెండు హాస్టళ్లకు హెచ్ డబ్ల్యు ఓ గా విధులు నిర్వహిస్తున్న అధికారికి ఏబిసిడబ్ల్యూఓ గా బాధ్యతలు ఇవ్వడం అంటే ఏ జీవో ప్రకారం అడ్మినిస్ట్రేషన్ డ్యూటీ చేస్తున్నారో తేల్చాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. పినపాక ఎస్టీ వెల్ఫేర్ సంబంధించిన ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ కి మణుగూరు బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ అధికారులు తన ఇష్టానుసారంగా అప్పగించారన్నారు. బీసీ సంక్షేమ శాఖలో అనేక గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వార్డెన్స్ డ్యూటీ టైమింగ్స్ ప్రకారం ఉండడం లేదన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ కమిషన్ కి రెగ్యులర్ ఏబిసిడబ్ల్యూఓ ను నియమించాలని లేఖ రాశామన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ జోక్యం చేసుకుని రెగ్యులర్ ఏబిసిడబ్ల్యూఓ ను నియమించాలన్నారు.




# సర్వైకల్ క్యాన్సర్ నివారణకు వ్యాక్సినేషన్



దుద్యాల్, ఏప్రిల్ 22 (విజన్ ఆంధ్ర ): దుద్యాల మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి పదవ తరగతి విద్యార్థులకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ టీకాలను తేదీ 22/04/2026 బుధవారం నాడు అందించబడును ఈ టీకాలను బాలికలకు మాత్రమే అందించబడును బాలికల వయసు తేదీ 20/04/2011 నుండి 20/04/ 2012 ఈ తేదీ మధ్యలో పుట్టిన వారు మాత్రమే అర్హులు ఈ టీకాలు వేయించుకునేందుకు ఈ టీకాలు వేయించేటప్పుడు తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు ఫోన్ తీసుకొని రావలెను అని ఒక ప్రకటనలో డాక్టర్ వందన తెలియజేశారు

# ప్రభుత్వ భూములను కాపాడండి : బీజేపీ



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర ): జీహెచ్ఎంసీ 53,56 డివిజన్ పరిధిలోని తుర్కయంజాల్ మునిసిపాలిటీ రెవెన్యూ పరిధిలోని వివిధ గ్రామాల్లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడాలని మంగళవారం బీజేపీ 53, 56వ డివిజన్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్మెట్ మండల తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ భూములు విచ్చలవిడిగా కబ్జాలకు గురవుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. భూకబ్జాదారులు ప్రభుత్వ భూములను కొల్లగొట్టె ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కబ్జాలకు గురైన భూములను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త రాంరెడ్డి, రమేష్, అర్జున్ గౌడ్, సురేష్, రవీందర్ రెడ్డి, కృష్ణ, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

**- ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదు**

**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



అచ్చంపేట ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో జరుగుతున్న జన గణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు మంగళవారం అచ్చంపేట పట్టణంలో ఎంఎస్ఎన్ హై స్కూల్ లో జరుగుతున్న జనగణన శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా శిక్షణ తరగతులు వివరాలను తెలుసుకున్నారు సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో కాగితంపై జనసేన వివరాలు రాసేవారని ప్రస్తుతం 2027 జనగణన కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ లో డిజిటల్ సర్వే జరుగుతుందని ఆయన అన్నారు ఇల్లు జనకరణ జాగ్రత్తగా చేయాలన్నారు డిజిటల్ సర్వే చేసేటప్పుడు ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లు యాప్ లో పొరపాటు జరగకుండా చూడాలన్నారు అదేవిధంగా ఎనిమి ఎనిమిరేటర్లు క్షేత్రస్థాయికి వెళ్లి ముందు తమకు అందజేసిన హౌస్ లిస్టు బ్లాక్ మ్యాప్ ఆధారంగా హద్దులను ముందస్తుగా తనిఖీ చేసుకోవాలని సూచించారు ప్రతి ప్రశ్నకు సమాధానం నమోదు చేసి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు ఏమైనా అనుమానం ఉంటే క్లియర్ చేసుకోవాలని చెప్పారు ఈ శిక్షణ తరగతులను సద్వినియం చేసుకుని జిల్లా అభివృద్ధికి తోడ్పడే జనగణను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి తహసిల్దార్ సైదులు మాస్టర్ ట్రైనర్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

బెల్లంపల్లి ఏప్రిల్ 21 విజన్ ఆంధ్ర ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల, బాలుర గురుకుల పాఠశాలలను సందర్శించి అభివృద్ధి పనులు, వంటశాలలు, మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, మెనూ అమలు ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన విద్య బోధన చేయాలని తెలిపారు. వంటశాలలను పరిశీలించి విద్యార్థులకు ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర వస్తువులను వినియోగించాలని తెలిపారు. బాలికల గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాలల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చేస్తున్న చిత్రలేఖనం ప్రక్రియను పరిశీలించి, వారి నైపుణ్యతను అభినందించారు. చిత్రలేఖనంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో 'హైడ్రా' మార్క్..

**- కబ్జాకోరల నుంచి సర్కారు భూమి విముక్తి!**

**- సర్వే నంబర్ 334లో బీసీ హాస్టల్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.. రెవెన్యూ, హైడ్రా అధికారులపై ప్రశంసల జల్లు**



నిజాంపేట, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): ప్రజా ఆస్తులు కాపాడితే అవి తిరిగి ప్రజా అవసరాలకే ఉపయోగపడతాయని నిజాంపేట రెవెన్యూ, హైడ్రా అధికారులు నిరూపించారు. రాజకీయ పలుకుబడి, అక్రమార్కుల అండతో కబ్జాకు గురవుతున్న విలువైన ప్రభుత్వ భూమిని అధికారులు సాహసోపేతంగా స్వాధీనం చేసుకోవడమే కాకుండా, అక్కడ సామాజిక ప్రయోజనం చేకూరేలా బీసీ హాస్టల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

సకాలంలో స్పందించిన యంత్రాంగం

నిజాంపేట సర్వే నంబర్ 334లోని ప్రభుత్వ స్థలంపై గత కొంతకాలంగా కబ్జాదారుల కన్ను పడింది. అయితే, ఈ విషయాన్ని గమనించిన స్థానిక రెవెన్యూ యంత్రాంగం, హైడ్రా (ఎం=ఆగా) అధికారులు సమన్వయంతో రంగంలోకి దిగారు. ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఆక్రమణలను తొలగించి, ఆ స్థలాన్ని తిరిగి ప్రభుత్వ పరం చేశారు.

పేద విద్యార్థులకు వరం: బీసీ హాస్టల్ నిర్మాణం

కేవలం భూమిని కాపాడటమే కాకుండా, ఆ స్థలాన్ని విద్యార్థుల భవిష్యత్తు కోసం కేటాయించడం విశేషం. ప్రస్తుతం అక్కడ బీసీ హాస్టల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అధికారుల ఈ నిర్ణయం పట్ల స్థానిక విద్యార్థులు, నిరుపేద కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. "ప్రభుత్వ భూములను కాపాడటం అంటే అది సమాజానికి ఆస్తిని సృష్టించడమే. నిజాంపేటలో అధికారులు తీసుకున్న ఈ చర్య ఇతర ప్రాంతాలకు ఆదర్శం అవుతుందని సామాజిక కార్యకర్త నిజాంపేట్ బిజెపి మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ టీం అన్నారు."

అధికారులకు కృతజ్ఞతల వెల్లువ

ప్రజా అవసరాల దృష్ట్యా భూమిని కాపాడి, అభివృద్ధి పనులకు సహకరిస్తున్న స్థానిక ఎమ్మార్వో (వీ=ూ), రెవెన్యూ సిబ్బంది, హైడ్రా అధికారులకు ఆకుల సతీష్ టీమ్ (నిజాంపేట్ సర్కిల్) ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. అక్రమార్కుల గురైన భూములను వెలికితీసి ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలకు కేటాయించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న హాస్టల్ నిర్మాణ పనులను చూసి స్థానికులు అధికారుల చిత్తశుద్ధిని కొనియాడుతున్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపి, ప్రభుత్వ స్థలాలను సంరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



## ఆయిల్ ఫామ్ సాగు పే అవగాహన

దుద్యాల్, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర ):దుద్యాల మండల పరిధిలోని పోలేపల్లి రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం,శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది రైతులకు ఆయిల్ ఫామ్ సాగు ఏ విధంగా చేయాలి ఏ విధంగా భూములను సాగు చేయాలి ఈ ఆయిల్ ఫామ్ సాగు ఎంత మోతాదులో నీరు అవసరం వస్తుంది ఏ విధంగా ఆదాయం వస్తుంది అని ఈ కార్యక్రమంలో రైతులకు వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కొడంగల్ డెవలప్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి ముఖ్యమంత్రి కొడంగల్ ను రైతులకు చాలా ఉపయోగంగా పంటలు పంటలు పండే విధంగా చేస్తున్నారు అని కొని కొనియాడారు ఈ కార్యక్రమంలో కొడంగల్ డెవలప్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి , వికారాబాద్ గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్,గ్రామాల సర్పంచ్‌లు ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్స్ మొగులప్ప మల్లికార్జున్ ఉధ్యాన శాఖ సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది

## మర్పల్లి సంగమేశ్వరాలయ పూజారి చంద్రయ్యస్వామి కన్నుమూత



మర్పల్లి, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని సంగమేశ్వర దేవాలయ ప్రధాన అర్చకులు కె. చంద్రయ్య స్వామి (95) మంగళవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. దశాబ్దాల కాలంగా సంగమేశ్వర స్వామి సేవలో తరిస్తూ, ఆలయ అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారు. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శిగా నిలిచారు. చంద్రయ్య స్వామి మరణవార్త వినగానే మర్పల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఆయన మరణం మర్పల్లి గ్రామానికి, చుట్టుపక్కల ప్రాంత భక్తులకు తీరని లోటు అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రయ్య స్వామి మరణం పట్ల స్థానిక రాజకీయ నాయకులు, ప్రముఖులు మరియు భక్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆలయ పవిత్రతను కాపాడటంలో మరియు ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. బుధవారం స్వస్థలం మర్పల్లిలో అంత్యక్రియలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# కే. సి. ఆర్.కాలనీ లో కల్లు దుకాణం



ఆర్మూర్బా బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) ఏప్రిల్ 21:- నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో అట్టాహసంగా ప్రారంభించిన డబల్ బెడ్ రూముల్లో ఒక పోర్షన్ పూర్తిగా కల్లు దుకాణంగా మారిపోయింది.పైగా కాలనీ ఆరంభంలోనే ఉండటం విశేషం.బాల్కొండ లో 7215 కుటుంబాలు ఉండగా ఇంత పెద్ద అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రానికి కేవలం 100 ఇల్ల డబల్ బెడ్ రూములకు రూ 629 లక్షలకు పైగా ఖర్చు చేసారు.బాల్కొండ లోని కే. సి. ఆర్. కాలనీ లబ్ది దారుల ఎంపికల్లో అవినీతి జరి గిందని, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారికి, ఆర్థికంగా డబ్బున్న వారికి , పైగా 5 నుండి 15 ఎకరాల వ్యవ సాయ భూములు ఉన్నవారికి, మరియు బాల్కొండ లో పెల్లి అయి వేరే జిల్లాలకు వెల్లి పోయిన స్త్రీలకు డబల్ బెడ్ రూములు ఎలా ఇచ్చారాని గత రెండు సంవ త్సరాలనుండి స్థానికులు అనేక ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మా పత్రిక నిఘా విభాగశీ క్లూస్ టీం మంగళవారం బాల్కొండ లోని కే. సి. ఆర్. కాలనీ ని సదర్శించడం జరిగింది.గత వర్షాలకు కాలనీలో పై కప్పులు ఊడి తలకు గాయం అయిందని కాలనీ వాసులు తెలిపారు. నాణ్యత లేని సిమెంట్ వాడరని, డబల్ బెడ్ రూముల నిర్మాణాలు జరిగే టప్పుడు వాటర్ క్యూరింగ్ చేయ లేదని కాలనీ వాసులు ఆరోపించారు.

**రెండో విడుతా జాబితాలో లోసగులా ?**

బాల్కొండ లో త్వరలో రెండో విడుతా డబల్ బెడ్ రూముల ఎంపిక జాబితాలో మా పేర్లు గల్లంతు అయ్యాయని పైగా డబల్ బెడ్ రూముకు తాము అన్ని విధాలుగా అర్హతలు ఉన్న మా పేర్లను స్థానిక మండల అభివృద్ధి అధికారి మరియు పూర్వపు గ్రామ కార్య దర్శి కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోలేదని రెండో విడుతా డబల్ బెడ్ రూము జాభితా 1 నుండి 626 పేర్లలో మా పేర్లు లేకుండా చేసారని తలారి ప్రణతి ఆరోపించారు.

**ప్రజా పాలన ఉట్టిదేనా ?**

తెలంగాణ లో మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వన్ని అధికారం ఇస్తే ప్రజా పాలనలో ఇచ్చిన దర ఖాస్తులు మాయం చేసారని మొదటి విడుతా ప్రజా పాలనలో తేదీ 02-01-2024 దరఖాస్తూ సంఖ్య. బి. ఎల్. కే /సి -18/0063, /బి. ఎల్. కే /సి - 21/010 ఁ బి. ఎల్. కే /సి -18 /0064, ఇందిరమ్మా ఇల్లు (డబల్ బెడ్ రూము )కోసం మల్లి తేదీ 23-01-2025 గ్రామ సభలో 2వ సారి దరఖాస్తూ చేయగా గ్రామ సభలో రిజిస్ట్రేషన్ రిజిస్టర్ లో క్రమ సంఖ్య (05)ఁ (06) నమోదు చేయాగ ఆ రిజిస్టర్ కనపడటం లేదని అధికారులు అంటున్నారని వారూ ఆవేదన వ్యక్తం చేసారు. తాము ఉమ్మడి కుటుంబాలో వేరే కాపురం ఉంటుంన్నామని మాకు వ్యవసాయ భూములు స్తిరా స్థులు, వారస త్వంపు ఆస్తులు కూడా లేవని వారూ వివరించారు.

**అమ్యమ్యయ్యా లకేనా డబల్ బెడ్ రూములు ?**

మొదటి విడుతా డబల్ బెడ్ రూముల ఎంపిక చేస్తున్నట్లు ప్రజలకు సమాచారం లేదని, గ్రామంలోని వివిధ కులాల అధ్యక్షులు కార్యదర్శులు ఆరోపిస్తు న్నారు.బాల్కొండలో మొదటి విడత డబుల్ బెడ్ రూములు అమ్యమ్యయ్యా "డబ్బుల్ " సమర్పించు కున్న వారికె మొదటి విడుతా "డబుల్ బెడ్ రూము లు" కేటాయించారని స్థానిక ప్రజలు ఆరోపణల గురించి వివిధ పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయి. "లక్కీ డ్రా పేరుతో పూర్వపు ఇన్చార్జి తహసిల్దార్ వినోద్ కుమార్ ప్రజల ముందు" లక్కీ డ్రా డబ్బా" చూపించి లొపాయి కారి ఒప్పందంతో మరో డబ్బాలో ఉంచుకున్న లబ్ధిదారుల పేర్ల డబ్బాను ప్రజల ముందు పెట్టి లబ్ధిదారుల ఎంపిక అని ఆ డబ్బాలో ఉన్న పేర్లను పిలవడంతో " కొందరు ప్రజలు ఇది అన్యాయం అని వేదిక వద్దకు దూసుక పోవడంతో అక్కడే ఉన్న పూర్వ అధికార పార్టీ మార్షల్స్ ప్రజల్ని అడ్డు కోవడం ప్రజల్లో అసంతృప్తి నెలకొంది.

**ఇలా చేస్తే ఏ సమస్య రాదు**

బాల్కొండ లో రెండో విడుతా డబల్ బెడ్ రూముల ఎంపిక బాల్కొండలోని అన్ని కులాల పెద్ద మను షులతో లబ్ధిదారుల ఎంపిక చేయిస్తే ఎలాంటి సమస్యలు రావని నిజామాబాద్ జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ సామాజిక సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నర్సింగ్ రావు జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## డాక్టరేట్ సాధించిన యువకుడిని సన్మానించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

తెలకపల్లి, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) మండలంలోని గట్టు రాయిపాకుల గ్రామానికి చెందిన యువకుడు తగిలి హుస్సేన్ ను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి సన్మానం చేశారు ఉన్నత చదువులు చదివిన ఆయన ఓయూ ద్వారా రాజనీతి శాస్త్రంలో పి హెచ్ డి చేసి ఇటీవల హుస్సేన్ డాక్టరేట్ పట్టా పొందారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత హుస్సేన్ ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు హుస్సేన్ వెంట ఆయన మిత్రులు కాశన్న,ప్రభాకర్ ,కృష్ణ ఉన్నారు.



# ప్రజా పాలనలో 'బుల్డోజర్' రాజ్యమా? చిరు వ్యాపారుల పొట్టకొట్టడం అన్యాయం!



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్నది 'ప్రజా పాలన' అని, కానీ చేస్తున్నది మాత్రం 'బుల్డోజర్ పాలన' అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్ పరిధిలో సుందరీకరణ పేరుతో చిరు వ్యాపారులను బలవంతంగా తొలగించడాన్ని నిరసిస్తూ ఆయన నేడు ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వంపై ఆయన సంధించిన ప్రధాన విమర్శలు ఇవే:

**అద్దెలు కట్టలేని దీనులపై ప్రతాపమా?**

దుకాణాలకు భారీగా కిరాయిలు

**- సుందరీకరణ పేరుతో పేదల బతుకులను రోడ్డున పడేస్తారా?:**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ ఆగ్రహం**

చెల్లించలేక, రోడ్డు పక్కన చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్న అభాగ్యులపై అధికారులు ప్రతాపం చూపడం దారుణమని ఉమామహేష్ పేర్కొన్నారు. 99 రోజుల పాలన ఉత్సవాల పేరుతో పేదల బతుకులను ఛిద్రం చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగదని ఆయన హితవు పలికారు. "ప్రభుత్వ అధికారులకు పేదలంటే అంత అలుసా? వారి కూడును, గూడును చెదరగొడుతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందా? ఇవన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిసే జరుగుతున్నాయా?" అని ఆయన ప్రశ్నించారు.

**ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే చర్యలు!**

ఇలాంటి అనాలోచిత చర్యల వల్ల ప్రభుత్వానికి మంచి పేరు కంటే చెడ్డ పేరే ఎక్కువగా వస్తుందని ఆయన హెచ్చరించారు. అధికారులు విచక్షణతో ఆలోచించాలని, సుందరీకరణ పేరుతో పేదవాడి కడుపు కొట్టడం మానవీయత అనిపించుకోదని స్పష్టం చేశారు.

**కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటం తప్పదు**

చిరు వ్యాపారుల పట్ల ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని ఉమామహేష్ హెచ్చరించారు.

ఐక్యత: బాధితులైన చిరు వ్యాపారులందరినీ సమీకరిస్తాం.

ఉద్యమం: ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా భారీ స్థాయిలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం. తక్షణమే తొలగింపులను ఆపి, పేద వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చిరు వ్యాపారులకు భరోసా కల్పించాలని, లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## సీఎం సభలో ఉర్రూతలూగించిన సాంస్కృతిక సేన కళాకారులు



కాటారం, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరిపల్లి గ్రామంలో టీపీసీసీ సాంస్కృతిక సేన ఉర్రూతలూగించింది. రైతు భరోసా రెండో విడత నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా జరిగిన సీ ఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలో టీపీసీసీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు సారథ్యంలో ఆట, పాట లతో ప్రజలను ఆకట్టుకున్నారు. టీపీసీసీ సాంస్కృతిక సేన రాష్ట్ర టీం తో పాటు భూపాలపల్లి జిల్లా కమిటీ టీమ్, ఏపూరి సోమన్న కళా బృందంతో ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాల పైనా వేదిక మీద పాటలు పాడి ప్రజలని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ సడవల్, జిల్లా సహాయ కార్యదర్శి సెగ్గం శ్రావణ్, జిల్లా సారథి కళాకారులు బల్లి సురేందర్, ఓనపాకల కుమార్ పాల్గొన్నారు.

## స్వామి వారిక ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర) : చిల్పూరుగుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారికి అష్టదళ పాద పద్మారాధన పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కిరణ్మయి దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఈవో లక్ష్మీ ప్రసన్న, ధర్మకర్తల మండలి సభ్యులు వేముల వెంకటేశ్వర్లు, రత్నాకరరెడ్డి, అర్చకులు బి రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# సింగూరు ఖాళీ.. పంపింగ్ తప్పదు మరి!

- 60 ఏండ్ల కిందిది కావడంతో రిపేర్లు చేయాలన్న ఎక్స్‌పర్ట్స్
- స్పిల్ వేలో పగుళ్లతో సమస్య
- 2 నెలల నుంచి నీళ్లు వదిలేస్తున్న ఇరిగేషన్
- ఉన్నవి 6.550 టీఎంసీలు మాత్రమే
- మరో 12 అడుగులు తగ్గితే పంపింగే..

చౌటకూర్ ఏప్రిల్ 21( విజన్ ఆంధ్ర) :-ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు బాగా రెడ్డి సింగూరు ప్రాజెక్ట్ నగరానికి తాగునీరందిస్తున్న సింగూరు జలాశయంలో నీటిమట్టం పూర్తిగా తగ్గిపోయింది. దీంతో పంపింగ్ ద్వారా నీటిని తెచ్చేందుకు వాటర్బోర్డు ఏర్పాట్లు చేస్తోంది. జంటనగరాలకు వివిధ రిజర్వాయర్ల నుంచి 580 ఎంజీడీల నీళ్లు వస్తుండగా..సింగూరు నుంచే 70 ఎంజీడీలు తీసుకువస్తున్నారు. ఈ జలాశయం పూర్తి కెపాసిటీ 29.917 టీఎంసీలు కాగా, గత ఏడాది ఈ టైంకు 19.232 టీఎంసీల నీళ్లు ఉండె.. కానీ, రిపేర్లు చేయాల్సిన అవసరం ఉండడంతో రెండు నెలల నుంచి ఇరిగేషన్‌అధికారులు ఖాళీ చేస్తున్నారు. హైదరాబాద్తాగునీటి అవసరాల కోసం 6.550 టీఎంసీలను ఉంచారు. మరికొద్ది రోజుల్లో 4 టీఎంసీలకు చేరుకుంటే పంపింగ్చేయాల్సిన పరిస్థితి ఉంటుంది.

### ఈ నెలాఖరు నుంచే..

సింగూరు డ్యామ్నిర్మించి 60 ఏండ్లు దాటిన నేపథ్యంలో కొంతమేర శిథిలావస్థకు చేరుకుంది. దీంతో పూర్తి కెపాసిటీ నీళ్లు నిల్వ చేసే పరిస్థితి లేదు. అంతేగాకుండా డ్యామ్నుంచి నీరు పారే స్పిల్వేలో పగుళ్లు రావడం, చాలా ఏండ్లుగా రిపేర్లు చేయక పోవడంతో ప్రమాదకర స్థితికి చేరుకుంది. నిపుణుల కమిటీ కూడా రిపేర్లు చేయాలని స్పష్టం చేయడంతో ఇరిగేషన్‌అధికారులు డ్యామ్ను ఖాళీ చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు నీటిని విడుదల చేస్తున్నారు. గత ఏడాది ఇదే సమయానికి 19.230 టీఎంసీలుండగా, ఇప్పుడు 6.550 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం సిటీ డ్రింకింగ్వాటర్కోసం రోజూ 70 ఎంజీడీలు తీసుకువస్తున్నారు. మరో12 అడుగులు తగ్గితే పంపింగ్చేయాల్సి ఉంటుందని వాటర్బోర్డు అధికారులు చెప్తున్నారు. తమ అంచనా ప్రకారం నెలాఖరులోపే పంపింగ్మొదలవుతుందంటున్నారు. సింగూరులో ఇప్పుడున్న నీళ్లు జూన్ వరకూ సరిపోయే విధంగానే ఉన్నాయని, ఒకవేళ సకాలంలో వర్షాలు కురవకపోతే తిప్పలు తప్పవంటున్నారు.

### రిపేర్లలో ఆలస్యం..

సింగూరు డ్యామ్రిపేర్ల విషయంలో ఇరిగేషన్‌అధికారులు కాలాయాపన చేస్తున్నారు. నిపుణుల కమిటీ ఫుల్కెపాసిటీ నీళ్లను ఉంచితే ప్రమాదకరమని చెప్పడంతో నీళ్లను వేగంగా ఖాళీ చేస్తున్నారు. కానీ, రిపేర్ల విషయాన్ని సీరియస్గా తీసుకోవడం లేదని తెలుస్తోంది. ఎందుకంటే ఇప్పటివరకూ మరమ్మతులకు సంబంధించి టెండర్లు కూడా పిలవలేదు. మరో రెండు మూడు నెలలు రిపేర్లు చేయకుండా వదిలేస్తే వర్షాలు కురిసినా నీళ్లను వదిలేయాల్సిన పరిస్థితే ఉంటుంది. సర్కారు స్పందించి తొందరగా రిపేర్లు చేయించాలని కోరుతున్నారు.

## జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మేనేజర్లకు సన్మా నం



జన్నారం, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర) : జిల్లా సహకా ర కేంద్ర బ్యాంకు మేనేజర్లను పలువురు నాయకు లు మంగళవారం రోజున శాలువలతో ఘనంగా సన్మానించారు. జన్నారం మండలకేంద్రంలోని ఆది లాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో నూతన మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ తోపా టు ఇన్ని రోజులు ఇక్కడ ఇంచార్జి మేనేజర్ గా బా ధ్యతలు నిర్వహించి బదిలీపై వెళ్తున్న రాజేష్ ను మండలంలో పలువురు నాయకులు శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ బదిలీ అయిన మేనేజర్ రాజేష్ సేవలు మరు వలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి సూతరి వినయ్, పిఏసీఎస్ మాజీ డై రెక్టర్ సాధుపాషా, సందీప్, శ్రీనివాస్ రెడ్డి బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు

కల్లూరు, ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర ): ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పుట్టినరోజు పురస్కరించుకొని మంగళవారం పట్టణ మెయిన్ రోడ్డు సెంటర్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సిరాజుద్దీన్, కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు ఇజ్జ గాని శ్రీలత ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ నందు పెషేంట్ లకు ఫ్రూట్స్, మజ్జిగ ప్యాకెట్‌లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, కిసాన్ ఉపాధ్యక్షులు యలమరెడ్డి వెంకటరామి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగినది.

# టేకులపల్లిలో మద్యం సిండికేట్ సామ్రాజ్యం..

- రోజుకు వేలల్లో కాదు, లక్షల్లో అక్రమ దందా..
- ఎమ్మార్పీకి మించి బెల్ట్ షాపులపై దోపిడి..
- నాలుగు వైన్ షాపులు ఒకే గూటిలో ..
- ఎక్సైజ్ శాఖ మౌనం పై తీవ్ర విమర్శలు..



టేకులపల్లి, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 21 టేకులపల్లి మండలంలో మద్యం సిండికేట్ వ్యవస్థ పూర్తి స్థాయిలో బలపడుతూ, అక్రమ వసూళ్లకు కేంద్రంగా మారినట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మార్పీ ధరలకు మాత్రమే మద్యం విక్రయించాల్సిన నిబంధనలు ఉన్నప్పటికీ, స్థానిక వైన్ షాపుల యజమానులు పరస్పరం సిండికేట్‌గా ఏర్పడి మార్కెట్‌ను తమ ఆధీనంలోకి తీసుకుని వినియోగదారులు, చిన్న వ్యాపారులను దోపిడీ చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సుమారు 200కు పైగా బెల్ట్ షాపులు ఉండగా, ఈ షాపులనే ప్రధాన లక్ష్యంగా చేసుకుని మద్యం సరఫరా జరుగుతోంది. ఒక్కో బీరు బాటిల్‌పై ఎమ్మార్పీ కంటే రూ.30 అదనంగా, క్వార్టర్ బాటిల్‌పై రూ.20 వరకు అధికంగా వసూలు చేస్తున్నారని స్పష్టమైన ఆరోపణలు ఉన్నాయి. బెల్ట్ షాపుల నిర్వాహకులు కూడా ఈ అదనపు భారం చివరకు సాధారణ వినియోగదారులపైనే మోపాల్సి వస్తోందని చెబుతున్నారు. ప్రతిరోజూ ఈ బెల్ట్ షాపులకు సుమారు గా రూ.5 నుంచి 6 లక్షల విలువైన మద్యం సరఫరా జరుగుతుండగా, ఎమ్మార్పీకి మించి రోజుకు సుమారు రూ.50 వేల వరకు అక్రమ వసూళ్లు జరుగుతున్నట్లు అంచనా. ఈ లెక్కన నెలకు దాదాపు రూ.15 లక్షలకు పైగా అక్రమ ఆదాయం ఈ సిండికేట్ చేతుల్లోకి వెళ్తోందని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. ఇది సంవత్సరానికి కోట్ల రూపాయల దందాగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఉన్న నాలుగు వైన్ షాపులు పోటీ పడకుండా ఒకే సిండికేట్‌గా మారి ధరలను నియంత్రిస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ సిండికేట్ వ్యవస్థ కారణంగా మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీ పూర్తిగా లేకుండా పోయి, వినియోగదారులు నష్టపోతున్నారు. ఇదిలా ఉండగా, ఈ అక్రమ వ్యవహారాన్ని అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారుల పాత్రపై కూడా తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మార్పీ ధరలకు మించి వసూళ్లను నిరోధించాల్సిన అధికారులే సిండికేట్ వ్యవహారాల్లో జోక్యం చేసుకుని పంచాయతీలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నాయి. ఈ పరిస్థితి ఎక్సైజ్ శాఖ ప్రతిష్టను దెబ్బతీస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోనే ఈ దందా యథేచ్ఛగా కొనసాగుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అధికారుల మౌనం సిండికేట్‌కు ప్రోత్సాహంగా మారిందని, దీనివల్ల అక్రమాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. టేకులపల్లి మండలంలో కొనసాగుతున్న మద్యం సిండికేట్ దందాపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, సామాజిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎమ్మార్పీ నిబంధనలను కఠినంగా అమలు చేసి, వినియోగదారులను దోపిడీ నుంచి రక్షించాలని కోరుతున్నారు.

# భావితరాల కోసం 'నీటి బొట్టును వడిసి పడదాం'

**- చైతన్యపురిలో లయన్స్ 320-�ణ ఆధ్వర్యంలో 'నీటి సంరక్షణ మహా ప్రతిజ్ఞ'**

**- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ బొగ్గారాపు దయానంద్ గుప్తా**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా, హైదరాబాద్‌లో 'నీటి సంరక్షణ మహా ప్రతిజ్ఞ' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం చైతన్యపురిలోని హనుమాన్ దేవాలయం వద్ద లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320-ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు భాగస్వాములై నీటిని పొదుపు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

**బెంగళూరు ఉదంతం మనకు హెచ్చరిక: ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ బొగ్గారాపు దయానంద్ గుప్తా మాట్లాడుతూ, నీటి వినియోగంపై నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరించారు. "నేడు బెంగళూరు నగరం ఎదుర్కొంటున్న తీవ్ర నీటి ఎద్దడి మన కళ్లముందే ఉంది. గతంలో జరిగిన పొరపాట్లు హైదరాబాద్‌లో పునరావృతం కాకూడదు. 'నీటి బొట్టు – వడిసి పట్టు' అనే నినాదాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఆచరించాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన బొగ్గారాపు శరత్ చంద్ర తో కలిసి ఆయన ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు.

**పర్యావరణ హితమే లయన్స్ లక్ష్యం: అన్నెం కోటిరెడ్డి**

జిల్లా పర్యావరణ సమితి చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "కలుషిత నీరు, ప్లాస్టిక్ వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి అన్నారు. నీటిని సంరక్షించి భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కఠినమైన వేసవిలో మానవత్వంతో ఆలోచించి, మూగజీవాల దాహం తీర్చడానికి ప్రతి ఇంటి ముందు, దుకాణం ముందు నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలి" అని కోరారు.

**ఘనంగా పర్యావరణ వారోత్సవాలు**

లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అమార్ పాల్ సింగ్ ఆదేశాల మేరకు, జిల్లా 320-ణ గవర్నర్ లయన్ అరవెల్లి అమర్నాథ రావు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ కార్యదర్శి లయన్ డా. బి. విజయ రంగా, వాటర్ వర్క్స్ ఏఈ శ్రీమతి ప్రశాంతి రెడ్డి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ చైర్మన్ డా. టీ సురేందర్, మేనేజర్ గురునాధం, ఇన్‌స్పెక్టర్ సురేందర్, జీవనది ఫౌండేషన్ ప్రెసిడెంట్ విజయ దుర్గ, ఎన్టీఆర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఉట్నూర్, ఏప్రిల్ 21, (విజన్ ఆంధ్ర): ఉట్నూర్ మండలం నాగపూర్ లో దాల్ మిల్, ఇంద్రవెల్లి మండలంలోని మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం. జన్నారం మరియు కడెం మండలలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోజ్జు మాట్లాడుతూ రైతుకు గిట్టుబాటు ధరకి ధాన్యాన్ని కొన్ని రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా ప్రభుత్వమే రైతులకు గిట్టుబాటు అయ్యే రేటుకే మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సంస్థ సిబ్బంది, రైతులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జనాభా గణన 2027 శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దారు గాయత్రి



దౌల్తాబాద్ ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర): జనాభా గణన 2027 లో భాగంగా ఇండ్ల జాబితా – ఇండ్ల గణన నిమిత్తం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో తహసిల్దారు గాయాత్రి ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు తగు సూచనలు చేశారు. నివాస, నివాసేతర, వాణిజ్య లేదా ఇతరత్రా ప్రతి భవనం మరియు గణన గృహాన్ని సందర్శించి, ఏ ఒక్క ఇల్లుని వదలకుండా ప్రతి ఇంటిని లెక్కించాలని, కుటుంబ సభ్యులను గౌరవంగా పలకరించి నోటిపై చేయబడిన 34 ప్రశ్నలు అడిగి, యజమాని ఇచ్చే సమాధానాలు మాత్రమే నమోదు చేయాలని, మొబైల్ యాప్ లో ఎప్పటికప్పుడు సమాచారాన్ని నమోదుచేసి, సింక్ చేయాలని తెలిపారు. తర్వాత ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు దౌల్తాబాద్ గ్రామంలో గల కొన్ని ఇండ్లకు వెళ్లి నమూనా ఇండ్ల గణన చేశారు. కుటుంబ సభ్యులతో వ్యవహరించే తీరు, ప్రశ్నలు అడిగి సమాచారాన్ని సేకరించడం, ట్రైనింగ్ మొబైల్ యాప్ లో నమోదు చేయడం జరిగింది. ఆ తర్వాత తరగతి గదిలో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తహసిల్దారు చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకొని, విజయవంతంగా ఇండ్ల గణన పూర్తి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## బాల వికాస వాటర్ ప్లాంట్ చార్జీల పెంపు, నిర్వహణ లోపాలతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు

జీణ మల్లంపల్లి : బాల వికాస వాటర్ ప్లాంట్ యాజమాన్యం అన్యాయంగా చార్జీలను పెంచడమే కాకుండా, సరైన నిర్వహణ (మెయింటెనెన్స్) లేకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ప్లాంట్‌లో శుభ్రత లేకపోవడం, నీటి నాణ్యతను నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక మంది ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. తాగునీరు ప్రాథమిక హక్కు అయినప్పటికీ, దీనిపై వ్యాపార ధోరణి చూపిస్తూ అధిక చార్జీలు వసూలు చేయడం అత్యంత ఖండనీయము. ఒకవైపు అధిక ధరలు వసూలు చేస్తూ, మరోవైపు కనీస స్థాయి నిర్వహణ కూడా చేయకపోవడం ప్రజల ప్రాణాలతో ఆటలాడినట్టే.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, బాల వికాస వాటర్ ప్లాంట్‌పై పూర్తిస్థాయి తనిఖీలు జరిపి, నీటి నాణ్యతను పరీక్షించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. వెంటనే చార్జీల పెంపును రద్దు చేసి, సరైన మెయింటెనెన్స్ చర్యలు చేపట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాము. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము

# దంచికొడుతున్న ఎండలు

**- నిర్మానుష్యమైన రహదారులు**

**- మండలంలో 44 డిగ్రీల పైచిలుకు ఉష్ణోగ్రత నమోదు**

**- బయటికొచ్చేందుకు జంకుతున్న జనం**

**- వేసవిలో జాగ్రత్తలు పాటించాలని వైద్యుల సూచన**

నల్లబెల్లి, ఏప్రిల్ 21(విజన్ ఆంధ్ర): వేసవి ఎండలు దంచికొడుతుండడంతో రహదారులన్నీ నిప్పుల కుంపటిగా మారిపోయి నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. గడిచిన కొద్దిరోజుల నుంచి సుమారు 44 డిగ్రీల పైచిలుకు ఉష్ణోగ్రతలు నమోదు కావటంతో ఉదయం ఎనిమిది గంటలకే ఇంటి నుంచి జనం బయటకొచ్చేందుకు జంకుతున్నారు. ఇక తప్పని పరిస్థితుల్లో బయటకు రావాల్సిన ఉద్యోగులు, కార్మికులు వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మిట్టమధ్యాహ్నం వేళ పరిస్థితి మాత్రం వేరుగా చెప్పనక్కర్లేదు. ఏ మాత్రం అజాగ్రత్త వహించినా, అనారోగ్యం బారిన పడతారని, తగిన జాగ్రత్తలు వహించాలని ఇప్పటికే వైద్యులు, వాతావరణ శాఖ అధికారులు సూచించటంతో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే మధ్యాహ్నం పూట ఎండ వేడిమి తట్టుకోలేక జనం బయటకు రావటం లేదు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రాకపోకలు లేకపోవడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా కన్పిస్తున్నాయి. ఎండలు రికార్డు స్థాయిలో నమోదు కావటం, వడ గాలులు వీయటంతో రాత్రి పదకొండు గంటలకు కూడా వాతావరణంలో వేడి తగ్గటం లేదు. ఈ క్రమంలో ఉక్కపోత నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు రకరకాల మార్గాలను అన్వేషిస్తున్నారు. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు రాకపోకలు సాగించే జనం శీతల పానియాలు, కూల్‌డ్రింక్స్, పండ్ల రసాలు, మజ్జిగ వంటివి సేవించడంతో ఇదివరకున్న ఈ షాపుల సంఖ్య ఇపుడు క్రమంగా పెరుగుతోంది. దుకాణాలు, ఆఫీసులు, ఇతర సంస్థల్లో విధులు నిర్వర్తించే వారు వేసవి తాపం నుంచి ఊరట పొందేందుకు ఏయిర్ కండిషన్లు, కూలర్లు వంటివి సమకూర్చుకుంటున్నారు.



**– వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలి**

**– డాక్టర్ పీ. బి.ఆచార్య..... వైద్యాధికారి నల్లబెల్లి**

ఈ వేసవిలో అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు. ఎండలో తిరిగేవారికి వేడి గాలులు వీచిన సమయంలో డిహైడ్రేషన్ తో పాటు, వడదెబ్బకు గురయ్యే అవకాశాలుంటాయి. వడదెబ్బ బారిన పడితే ఆకలిని, శక్తిని కోల్పోయి బలహీనంగా మారుతారు. ముఖ్యంగా వేడి వాతావరణంతో పిల్లలు, వృద్ధులు ఎండ వేడిమిని తట్టుకోలేరు కావున వేసవి నుంచి ఉపశమనం పొందాలంటే తగిన జాగ్రత్తలు పాటించాలి. ఎండలో తిరిగేవారు గొడుగులు, తలపాగ, టోపీలు ధరించాలి. ప్రతి ఒక్కరూ వేసవి జాగ్రత్తలు పాటించాలి.

## పుస్తకాలు చదివితేనే విద్యార్థులకు విజ్ఞానం: ప్రిన్సిపల్ ఏ ఆర్ లక్ష్మి

తెలకపల్లి, ఏప్రిల్ 21 (విజన్ ఆంధ్ర)పుస్తకాలు చదివితేనే విద్యార్థులకు జ్ఞానం లభిస్తుందని ప్రిన్సిపల్ లక్ష్మీ అన్నారు మండల కేంద్రం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకత వివరించారు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో లైబ్రేరియన్ బ్యూలా ఉపాధ్యాయులు నున

